

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

మరో గల్ఫ్ బాధితుడికి

## లోకేష్ ఆపన్న హస్తం

5

రెడ్‌బుక్ తెరవకముందే

## జగన్ గగ్గోలు

- మంత్రి లోకేష్ ఎద్దేవా

5

# జగన్ ఐదేళ్ల ఆర్థిక అరాచకం

## రాష్ట్ర అప్పులు రూ.9,74,556 కోట్లు

### శాసనసభలో వెల్లడించిన సీఎం చంద్రబాబు



- లెక్కలన్నీ తేలితే అప్పుల మొత్తం మరింత పెరిగే అవకాశం
- పెండింగ్ బిల్లులు రూ.1,35,224 కోట్లు
- ఒక్కో పౌరుడిపై తలసరి అప్పు రూ.1.44 లక్షలు
- విభజన కంటే వైసీపీ పాలనతో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం
- తీవ్ర ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం
- గత ప్రభుత్వ అసమర్థ విధానాలే కారణం
- అమరావతి విధ్వంసంతో అపార నష్టం
- మూలధన వ్యయం తగ్గించడంతో రాష్ట్ర ఆదాయం తగ్గింది
- నిధులు మళ్లించారు, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు

2

జగన్.. ధైర్యముంటే

## సభకు రా

- 36 మందిని హత్య చేశారంటున్నావు.. వాళ్ల పేర్లు చెప్పు
- తక్షణం చర్యలు తీసుకుంటా
- అసెంబ్లీలో సవాల్ విసిరిన సీఎం చంద్రబాబు

9లో

వరద బాధితులను

## ఆదుకుంటాం

- దెబ్బతిన్న ప్రతి రైతుకూ సాయం
- ఇళ్లు నీట మునిగిన ప్రతి కుటుంబానికి రూ.3 వేల తక్షణ సాయం
- 1.06 లక్షల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది
- నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన

5లో

### పొలిటికల్ పెన్‌కౌంటర్



అధికారంలో జగను ఉండివుంటే.. అనే చర్చ రాష్ట్రంలో మొదలైందని జగన్ గప్పాలు మొదలెట్టారు. కొత్త ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని విమర్శిస్తూనే.. తానుంటే సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేసి ఉండేవాడినని డాంబికాలు పలికారు.

గద్దెపైన ఉన్నపుడు
ఏమున్నది తమరిగొప్ప.!
వచ్చిని ఏపీ మొత్తం...
మారెనుగా అప్పు కుప్ప!!

చావుదెబ్బ తిన్నగాని
మానలేదు అబద్ధాలు!
వెర్రివెంగళప్ప జగను
పలుకుతుండు ప్రగల్భాలు!!

అతనుంటే గద్దెపైన
ఏదేదో చేయునంట..!
జలగన్నల చిలక పలుకు
జనం వినగ కడుపుమంట!!

నవ్విపోర ఎవరైనా..
నేతిబీర మాటలకు..!
రాష్ట్ర ప్రజలు పడిపోరుగ..
జగను కట్టు కథలకు!!

-మహాదేవ

మహిళల సంక్షేమం,

## ఆర్థిక బలోపేతమే లక్ష్యం



- మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు
- ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కుప్పంలో త్వరలో ఉచిత డీఎస్సీ కోచింగ్
- హైదరాబాద్ మాదిరిగా ఐఏఎస్ ఉచిత కోచింగ్‌పై దృష్టి పెడతాం
- కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా స్కూలు ఏర్పాటుకు చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు
- కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన భువనేశ్వరి

7లో

## ప్రజా ప్రభుత్వంపై అభినందనల వెల్లువ



- సమస్యల పరిష్కారానికి నాయకుల చొరవపై హర్షం
- అర్జీలు స్వీకరించిన మంత్రి పయ్యావుల, పల్లా శ్రీనివాసరావు
- వినతులపై అధికారులకు అప్పటికప్పుడే ఆదేశాలు

- వివరాలు 10 లో..

మడ అడవుల విధ్వంసంపై

### చట్టపరంగా కఠిన చర్యలు

- మాంగ్రూవ్ సెల్ ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ
- కేంద్ర ప్రభుత్వ సహకారంతో మడ అడవుల విస్తీర్ణం పెంచుతాం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

- వివరాలు 4 లో..

సెంట్రల్ డివైడర్లలో

### ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలి

- వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు తాగునీటి పరీక్షలు
- అన్న క్యాంటీన్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ దిశానిర్దేశం

- వివరాలు 4 లో..

పాఠశాల గోడ కూలి మృతి చెందిన విద్యార్థి

### కుటుంబానికి రూ.5 లక్షల సాయం

- ప్రకటించిన మంత్రి లోకేష్
- ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన

7

చదువుల తల్లికి

### మంత్రి లోకేష్ ఆర్థిక సాయం

- వ్యక్తిగత నిధుల నుంచి ట్యూషన్ ఫీజు అందజేత

5

మంత్రి లోకేష్‌ను కలిసిన

### వైసీపీ ఎమ్మెల్సీ జకియా ఖానం

7

జగన్‌రెడ్డి మద్యం దందాపై

### ఈడీతోనూ విచారణ: మంత్రి కొల్లు

11

సాక్షి సిబ్బందికి

### ప్రభుత్వ డబ్బుతోనే జీతాలు: ఆనందబాబు

11

కాంటూరు ఎత్తు తగ్గించి

### పోలవరం నిధుల దోపిడీకి కుట్ర

- మంత్రి నిమ్మల

11

# జగన్ ఐదేళ్ల ఆర్థిక అరాచకం

- రాష్ట్ర అప్పులు రూ.9,74,556 కోట్లు
- శాసనసభలో వెల్లడించిన సీఎం చంద్రబాబు
- లెక్కలన్నీ తేలితే అప్పుల మొత్తం మరింత పెరిగే అవకాశం
- పెండింగ్ బిల్లులు రూ.1,35,224 కోట్లు
- ఒక్కో పౌరుడిపై తలసరి అప్పు రూ.1.44 లక్షలు
- విభజన కంటే వైసీపీ పాలనతో రాష్ట్రానికి కోలుకోలేని నష్టం
- తీవ్ర ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం
- గత ప్రభుత్వ అసమర్థ విధానాలే కారణం
- అమరావతి విధ్వంసంతో అపార నష్టం
- మూలధన వ్యయం తగ్గించడంతో రాష్ట్ర ఆదాయం తగ్గింది..
- నిధులు మళ్లించారు, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాసనసభలో శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభానికి గత ప్రభుత్వ అస్తవ్యస్త, అసమర్థ, అరాచక విధానాలే కారణమని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాసనసభలో శుక్రవారం శ్వేతపత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన కష్టాలున్నప్పటికీ 2014-19 మధ్య రాష్ట్రాన్ని పెట్టుబడులకు చిరునామాగా నిలిపామన్నారు. రాష్ట్ర ఆదాయం పెంచేందుకు నిరంతరం కృషి చేశామన్నారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్థిక అరాచకం రాజ్యమేలిందన్నారు. ఆదాయం తగ్గి, అప్పులు పెరిగాయన్నారు. నేడు రాష్ట్ర అప్పులు రూ.9,74,556 కోట్లకు చేరాయన్నారు. ఒక్కో పౌరుడిపై తలసరి అప్పు రూ.1.44 లక్షలుగా ఉందన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనే మనకు చాలా సమస్యలు వచ్చాయన్నారు. వాటిని అధిగమించి తిరిగి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న సమయంలో వైసీపీ అధికారంలోకి రావటంతో గత ఐదేళ్లలో కోలుకోలేని నష్టం జరిగిందన్నారు.

## విభజన సమస్యలు

రాష్ట్ర విభజన సమయంలో జరిగిన అన్యాయం, రాజధాని హైదరాబాద్ తెలంగాణకు వెళ్లడం వల్ల వచ్చిన నష్టాన్ని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర విభజన అశాస్త్రీయంగా, అన్యాయంగా, హేతుబద్ధత లేకుండా జరిగింది. స్టేక్ హోల్డర్స్‌ని ఎవరినీ విశ్వాసంలోకి తీసుకోలేకపోయారు. ఇంకో పక్కన విభజిత ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ ప్రాంతాలు తక్కువగా ఉన్నాయి. పెద్ద నగరాలు లేవు. పట్టణ ప్రాంతాలు లేకపోతే ఆదాయం కూడా తగ్గుతుంది. విభజన సమయంలో రాష్ట్రానికి వచ్చిన 46 శాతం ఆదాయంతో 58 శాతం జనాభాను పోషించాల్సి వచ్చింది. గత ప్రభుత్వం మూలధన వ్యయాన్ని తగ్గించడం వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గింది. అప్పుల భారం పెరిగి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా దిశగా పోతోంది. అమరావతి అభివృద్ధిని నిలిపివేయడం వల్ల రాష్ట్రానికి భారీ నష్టం వాటిల్లింది. పోలవరం ప్రాజెక్టు పనులు అలస్యం కావడం, అనవసర ఖర్చులు పెరగడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వం అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం 95 వేల 185 రూపాయలుంటే, విభజన తర్వాత మన రాష్ట్రంలో 93 వేల 903 రూపాయలకు తగ్గింది. అదే సమయంలో తెలంగాణలో తలసరి ఆదాయం 1 లక్షా 24 వేల 104 రూపాయలకు పెరిగిందని సీఎం చంద్రబాబు వివరించారు.

## రైతులకు అప్పుల భారం.. క్షీణించిన వ్యవసాయ రంగం

2014లో వ్యవసాయ ఆదాయపరంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణను పోలిస్తే 33శాతంతో మనం ముందుంటే తెలంగాణలో 19శాతం ఉంది. పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ ఆదాయం 23శాతంగా ఉంటే తెలంగాణ ఆదాయం 19శాతంగా ఉంది. సర్వీస్ సెక్టార్ చూస్తే ఆంధ్రప్రదేశ్ 44శాతం, తెలంగాణ 61 శాతంగా ఉంది. 17శాతం తేడా ఒక్క సేవల రంగంలోనే వచ్చింది. దానికి కారణం హైదరాబాద్. దీని వల్ల సేవల రంగంలో రాష్ట్రానికి కొన్ని అనివార్య సమస్యలు వచ్చాయి. అలాంటి సమస్యలతో విభజన జరిగింది. ఒక విధంగా చెప్పాలంటే రెండూ తెలుగు రాష్ట్రాలే.. రెండు చోట్లా తెలుగు జాతే ఉంది. నాకు ఒకటే సంతృప్తి. నేను ఆరోజు చేసిన అభివృద్ధిని తెలంగాణలో తరువాత వచ్చిన ప్రభుత్వాలు కొనసాగించాయి. అందువల్ల ఇబ్బందులు తగ్గాయి. హైదరాబాద్ తెలంగాణకు వెళ్లటంతో అక్కడ అభివృద్ధిపరంగా ఒక సానుకూల వాతావరణం ఏర్పడింది. ఇక్కడ మళ్లీ ఈ రాష్ట్రంలో మనం అభివృద్ధి చేసుకోవాలి. మనకు కూడా కొన్ని అనుకూలతలు ఉన్నాయి. ఒక కొత్త రాజధాని కట్టుకునే అవకాశం వచ్చింది. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. పోలవరాన్ని పూర్తి చేస్తే ప్రతి ఎకరానికి నీళ్లు ఇచ్చుకోవచ్చు. రాష్ట్రానికి సుదీర్ఘమైన తీరప్రాంతం ఉంది. ఇవన్నీ కూడా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం కూడా తెలంగాణతో సమానంగా ముందుకు పోతుందన్నఉద్దేశంతో టీడీపీ హయాంలో 5 ఏళ్లు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులుచేపట్టాం. అదే సమయంలో సంక్షేమాన్ని కూడా బ్యాలెన్స్ చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు వివరించారు.

## జలవనరులపై శ్రద్ధ.. సత్ఫలితాలు

టీడీపీ హయాంలో 2014-19 మధ్య ఇరిగేషన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కోసం ఎన్నడూ లేనంతగా ఖర్చు చేశాం. ఇరిగేషన్ కోసం 5 సంవత్సరాలలో 64 వేల కోట్ల రూపాయలు వ్యయం చేశాము. చరిత్రలో ఎప్పుడూ పెట్టని విధంగా పెట్టుబడులు పెట్టాం. దాని తగ్గట్టుగానే ఫలితాలు వచ్చాయి.

## పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్

పోలవరం పూర్తయ్యే లోగా తక్షణ ప్రయోజనాల కోసం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్మించి నీళ్లు తీసుకొచ్చాం. రూ. 1667 కోట్లు పెడితే ఈరోజు దాని వల్ల వచ్చిన ఆదాయం చూస్తే ఇంచుమించుగా రూ.44,000 కోట్ల మేర ఉంది.

## విమానాశ్రయాల అభివృద్ధి

విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. కర్నూలు సమీపంలోని ఓర్వకల్లులో కూడా ఎయిర్ పోర్ట్ నిర్మించాం. అదైతే ఒక సంవత్సరంలోనే పూర్తి చేశాం. భోగాపురం కొత్త విమానాశ్రయం నిర్మాణానికి మొత్తం ఏర్పాట్లు పూర్తి చేశాం. నిర్మాణ పనులు కొనసాగిస్తే ఎప్పుడో పూర్తయి ఉండాల్సింది. అయితే వైసీపీ ప్రభుత్వం కావాలని టెండర్లు రద్దు చేసింది. విమానాశ్రయానికి కేటాయించిన భూమిని కూడా తగ్గించింది. అది పూర్తి కావాలంటే మరో రెండు సంవత్సరాలు పడుతుంది.

## రోడ్ల అభివృద్ధి

రాష్ట్రంలో 4,386 కిలోమీటర్ల మేర రోడ్ నెట్ వర్క్ అభివృద్ధి చేశాం.

## పోర్టుల అభివృద్ధి

అప్పుడున్న పోర్టులు కాకుండా మచిలీపట్నం, భావనపాడు, రామాయపట్నం కొత్త పోర్టుల నిర్మాణ పనులు ప్రారంభించాం. అవి కూడా పీపీపీ మోడల్‌లో చేపట్టాం. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ వాటి పాలసీ మార్చి దాన్ని ఈపీసీ మోడల్ కు తీసుకువచ్చి కావలసిన వాళ్లకు అప్పగించటంతో నిర్మాణంలో అంతులేని జాప్యం జరుగుతోంది. కాకినాడ స్పెషల్ ఎకనమిక్ జోన్ కింద దేశంలో ఎక్కడా లేని విధంగా 8 వేల ఎకరాలు అక్కడ మనం సేకరిస్తే, దౌర్జన్యాలు చేసి ఆ భూములు చేతులు మారే పరిస్థితి తీసుకువచ్చారు.

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 5 ఏళ్లలో ఒక్క సంవత్సరం మనం రెండో స్థానంలో ఉంటే, 4 సార్లు మనం నంబర్ వన్ ప్లేస్ లో ఉన్నాం. 8 లక్షల మందికి స్కిల్ ట్రెనింగ్ ఇవ్వగలిగాం.

## ఇండస్ట్రియల్ కారిడార్స్

వైజాగ్- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ), చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సీబీఐసీ).. ఈ రెండు ఇండస్ట్రియల్ కారిడార్స్ ని డెవలప్ చేశాం. 14,213 ఎకరాలు ఇండస్ట్రియల్ ల్యాండ్ ని 1945 యూనిట్లకి కేటాయించాం.

## పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్

కియా మోటార్స్, హీరో మోటార్స్, ఏషియన్ పెయింట్స్, ఇసూజు మోటార్స్, అపోలో టైర్స్, ఫాక్స్ కాన్, సెల్ కాన్ ఇలాంటి అనేక కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. ఆ రోజు పెట్టుబడులంటే దానికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ పేరు చెప్పే పరిస్థితి వచ్చింది. పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి.

## మిగులు విద్యుత్‌కు బాటలు

2014-15లో 22.5 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉంటే 5,6 నెలల్లోనే కొరత అధిగమించి 2019 కి మిగులు కరెంట్ కూడా ఇచ్చాం. ఇంకో పక్క విద్యుత్ తలసరి వినియోగం 1003 యూనిట్ల నుంచి 1234 యూనిట్లకు పెంచాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చాం. రూ. 16 లక్షల కోట్లకు ఎంవోయూలు చేసుకున్నాం. రూ. 5 లక్షల కోట్ల మేర కంపెనీలన్నీ పనులు ప్రారంభించాం. 7 లక్షల 72వేల ఉద్యోగావకాశాలు కల్పించాం

## ఏనాడూ సంక్షేమం మరవలేదు

ఒక పక్క అభివృద్ధి చేస్తూనే సంక్షేమాన్ని మాత్రం విస్మరించలేదు. రూ.200పెన్షన్‌ను రూ.1000కి పెంచి, తరువాత రూ.2000కు పెంచాం. అంటే రూ.200 పెన్షన్‌ను 10రెట్లు పెంచిన ప్రభుత్వం మనది. ఈరోజు మళ్లీ రూ.3000 ఉంటే ఒకేసారి రూ.4000 చేశాం. మొదటి నెలలో చెప్పిన మాట ప్రకారం బకాయిలు కలిపి 7వేల రూపాయలు పేదవాళ్లకి ఇచ్చాం.

## ఇతర అంశాలు

రైతుల రుణమాఫీ: కష్టాల్లో ఉన్నా రూ.15,279 కోట్లు ఇచ్చాం.

43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి ఉద్యోగుల పక్షాన నిలబడ్డాం

20 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇచ్చాం.

తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ లు తీసుకువచ్చాం.

డ్వాక్రా సంఘాల (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ) ఆదాయం రూ. 36,000 ఉంటే రూ.84,670 లు తలసరి ఆదాయం వచ్చే పరిస్థితికి తీసుకువచ్చాం.

బడి పిలుస్తోంది, పేదరికంపై గెలుపు, ఆరోగ్యం పరిశుభ్రత, నీరు- చెట్టు, పొలం పిలుస్తోంది.. ఇలాంటి అనేక కార్యక్రమాలు తీసుకువచ్చాం. ఎన్ని ఇబ్బందులున్నా బడ్జెట్ లో 34 శాతం సంక్షేమానికి ఖర్చు పెట్టాం. అదే పరిస్థితి కొనసాగి ఉంటే మనకు ఇన్ని ఇబ్బందులు వచ్చి ఉండేవి కావు.

## 32 లక్షల ఆయకట్టు స్థిరీకరణ - కొత్త ఆయకట్టుకు నాంది

బడ్జెట్‌లో రూ.48,000కోట్లు ఇరిగేషన్‌కు ఖర్చుపెట్టాం.
రూ.20,000కోట్లు నీరు-చెట్టు,నరేగాలో ఖర్చుపెట్టాం.
32 లక్షల 30వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాం.
45 వేల 288 చెరువులను అభివృద్ధి చేశాం.
11 లక్షల 30వేల ఎకరాల కొత్త ఆయకట్టును తీసుకువచ్చాం.

పట్టిసీమ ద్వారా గోదావరి నుండి కృష్ణమ్మకు నీళు తీసుకొచ్చాం. దేశంలోనే మొట్టమొదటగా 2 నదుల అనుసంధానం ఈ రాష్ట్రంలో జరిగింది. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లు ఆ ప్రక్రియ నిలిచిపోయింది. పట్టిసీమను వైసీపీ ప్రభుత్వం పక్కనపెట్టింది. పట్టిసీమ నీరు విడుదల చేస్తే నాకెక్కడ మంచి పేరు వస్తుందో, రైతులకు నేనెక్కడ గుర్తొస్తానో అని దాన్ని కూడా ఆపేసిన దుర్మార్గమైన ప్రభుత్వాన్ని గత ఐదేళ్లలో చూశాం. చివరికి రైతులకు నీళ్లు కూడా ఇవ్వలేదు. పులిచింతలలో ఉండే నీళ్లు అయిపోతే కృష్ణా డెల్టాకు నీళ్లు లేని పరిస్థితిని తీసుకువచ్చారు. గోదావరి ఉన్నంత వరకు, కృష్ణా నది ఉన్నంత వరకు .. రెండు నదుల సాక్షిగా చెబుతున్నాను ఈ ప్రాంతానికి నీటి ఎద్దడి రాకూడదు. కానీ అలాంటి నీటి ఎద్దడిని సృష్టించిన మహానాయకుడు గత ముఖ్యమంత్రి..అదే ఆయన చూపించినటువంటి పరిపాలన అని సీఎం చంద్రబాబు విమర్శించారు.

## ఆంధ్రుల జీవనాడి పోలవరం

పోలవరానికి 15,364కోట్లు ఖర్చు పెడితే అందులో రూ.11,762 కోట్లు 2014-19లో ఖర్చు పెట్టాం. అదే తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే 2021కి ఆ ప్రాజెక్టు పూర్తయ్యేది. ఇవాళ మరో మూడేళ్లు అనుకుంటున్నాం. పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. గోదావరికి ఒకేసారి 55 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా పోలవరం ప్రాజెక్టును డిజైన్ చేశారు. చైనాలోని త్రీ గోర్జెస్ డ్యాం ప్రపంచంలోనే పెద్ద ప్రాజెక్టు అని చెబుతారు.. దాని కంటే ఎక్కువ వరద వచ్చే పెద్ద ప్రాజెక్టు పోలవరం. అందుకే ఏ మాత్రం రిస్క్ తీసుకోవద్దనే ఉద్దేశంతో రూ.990కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించాలని క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఈ దుర్మార్గమైన పాలన గురించి వైసీపీ వాళు కూడా కూర్చుని వినిఉంటే బాగుండేది. కానీ ఆ 10 మందిలో

- (మిగతా వివరాలు 3లో)

చైతన్యరథం

# జగన్ ఐదేళ్ల ఆర్థిక అరాచకం

(2వ పేజీ తరువాయి)

ఎవరికీ వినే ఓపిక కూడా లేదు. ఒక దుర్మార్గమైన పాలన వల్ల రూ.466 కోట్లతో పూర్తయిన డయాఫ్రం వాల్‌కు ఈరోజు మరో రూ.990 కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కాలయాపన చేయడం వల్ల 2021కి అయ్యే ప్రాజెక్టు 2027, 2028కి పూర్తయ్యే పరిస్థితి వచ్చింది. పోలవరం పూర్తయి ఉంటే రూ.45,000 కోట్లు ఆదాయం వచ్చేది. డ్యామేజీలు, అదనపు ఖర్చు రూపేణా రూ. 4,900 భారం పడింది. హైడల్ పవర్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.3000 కోట్లు ఆదాయం వచ్చేది. ఒక్క పోలవరంపై వచ్చిన నష్టం రూ.55,000 కోట్లు.

## ఇతర ప్రాజెక్టులు

పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్: 2,15,000 ఎకరాలు, బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార: 2,10,520 ఎకరాలు, హంద్రీనీవా సుజల స్రవంతి: 1,93,000 ఎకరాలు,

సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి: 1,64,000 ఎకరాలు, శ్రీ కృష్ణదేవరాయ గాలేరు నగరి సుజల స్రవంతి: 65,000 ఎకరాలు, కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ 60,000 ఎకరాలు. ఇన్ని ఎకరాల కొత్త ఆయకట్టును అనాటి తెలుగుదేశం ప్రభుత్వం సృష్టించిందని సీఎం చంద్రబాబు చెప్పారు.

## అభివృద్ధి కేంద్రంగా అమరావతి

అమరావతి రాజధాని వరల్డ్ బెస్ట్ సిటీగా తయారయ్యేది. ఈరోజు దేశంలో కొత్త నగరాలు రావాలనే బలమైన ఆకాంక్ష ఉంది. ఇప్పుడు ఉన్న నగరాలన్నీ చాలా పూర్వం నుండి ఉన్నవే. ఆరోజు హైదరాబాద్ లో హైదరాబాద్, సికింద్రాబాద్ అని రెండు నగరాలు ఉంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యత ఇవ్వాలని నేను సైబరాబాద్ నగరాన్ని సృష్టించాను. ఆ పేరు నేనే పెట్టాను. అమరావతి నిర్మాణం వేగంగా జరిగి ఉంటే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీగా తయారయ్యేది. అమరావతి ఫస్ట్ లెటర్ ఏ, లాస్ట్ లెటర్ ఐ. అంటే ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్). అక్కడ హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ..ఇక్కడ అమరావతి దేవతల రాజధాని.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా తయారై ఉండేది.. దాన్ని దుర్మార్గులు దెబ్బతీశారు. రాజధాని విషయంలో రైతులు చూపించిన స్ఫూర్తి కూడా చాలా ముఖ్యమైనది. 34,400 ఎకరాలు, 29,966 మంది రైతులు ఒక్క వివాదం లేకుండా పూర్తిగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములు ఇచ్చారు. ఐకానిక్ భవనాల నిర్మాణానికి రూ.41,171 కోట్లకు టెండర్లు పిలిచాం. రూ. 4,318 కోట్ల పనులు అయ్యాయి. అందులో రూ.1268 కోట్ల బిల్లులు గత వైసీపీ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచింది. అమరావతి పూర్తయి ఉంటే ప్రపంచం మొత్తం చర్చించుకునే విధంగా ఉండేది. ఒకప్పుడు నేను ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా అక్కడి వారికి చెప్పేవాడిని.. హైదరాబాద్ రమ్మని.. వాళ్లు అడిగేవాళ్లు హైదరాబాద్ అంటే మీది పాకిస్థాన్ హైదరాబాదా.. లేక ఇండియా హైదరాబాదా అని.. నేను గర్వంగా చెప్పేవాడిని ఇండియా హైదరాబాద్ అని. ఇప్పుడు ప్రపంచంలో హైదరాబాద్ గురించి ఎవరికీ చెప్పక్కర్లేదు. ఇండియా హైదరాబాద్ ను ప్రపంచ పటంలో పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కూడా గర్వంగా చెబుతున్నాం. అమరావతి కూడా ప్రపంచంలో ఒక మేలైన నగరంగా ఉండేది. ప్రస్తుతం 50వేల నుండి లక్ష మంది అక్కడ నివాసం ఉన్నారు. మనంమరింతగా ముందుకు తీసుకు వెళ్లేవాళ్లం. 7 లక్షల ఉద్యోగాలు వచ్చేవి.. ఈరోజు ఇది డెవలప్ అయి ఉంటే కనీస సంపద రూ.2 లక్షల కోట్ల నుండి 3, 4 లక్షల కోట్ల రూపాయల ఆస్తి ప్రభుత్వానికి వచ్చేది. దానిని కూడా దెబ్బతీశారు. మళ్లీ అమరావతికి పూర్వ వైభవం వస్తుంది. ప్రపంచం మొత్తం చర్చించే రోజు తప్పకుండా తీసుకువస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఎకనమిక్ గ్రోత్‌లో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్

2014-19 మధ్య 5 సంవత్సరాలలో ఎకనమిక్ గ్రోత్ 13.5 శాతంతో టాప్ -3లో మన రాష్ట్రం ఒకటి. దాదాపుగా నెంబర్ 1 గా చేయగలిగాం. తయారీ రంగంలో 10 శాతం వృద్ధి. ప్రైమరీ సెక్టార్ అంటే వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 16 శాతం వృద్ధి.. అందులో కూడా ఆక్వా కల్చర్ 29.6 శాతం వృద్ధి సాధించింది. 7 లక్షల 72 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. రాష్ట్ర ఆదాయం 13.2 శాతం పెరిగింది. పెద్ద రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచాం. ప్రతి ఒక్కరికి తలసరి ఆదాయం పెరిగినప్పుడే మనం చేసే పనుల ఫలితాలు తెలుస్తాయి. ఆ రోజు మనం 13.2 శాతం పెంచాం. ఆలిండియా లెవల్లో పెరుగుదల 9.7 శాతం .. అంటే దేశ సగటు కన్నా 3.5 శాతం తలసరి ఆదాయం పెంచిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## 2019లో పతనం ప్రారంభం

ఆరోజు తెలంగాణ కంటే కూడా అన్ని విధాలుగా మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారి వైసీపీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర పతనం ప్రారంభమైంది. అంకెలు చూస్తే చాలా అధ్వాన్నమైన పరిస్థితికి వచ్చాం. వ్యవసాయం లో 2014-19లో 16 శాతం సీఏజీఆర్ పెరిగితే 2019-24 వచ్చేసరికి 10.3 శాతం. అంటే 5.7 శాతం వ్యవసాయ వృద్ధి ఐదేళ్లలో తగ్గిపోయింది. అంటే రైతులకు ఎంత ఆదాయం తగ్గింది, రైతులకు ఏ విధంగా అప్పులు పెరిగాయి దీన్ని బట్టే మనకు అర్థమవుతుంది. 2014-19లో సర్వీస్ సెక్టార్ 11.9 శాతం పెరిగితే 2019-24లో 9.9 శాతం అంటే 2.2 శాతం తగ్గింది.. ఓవరాల్ గా గ్రోత్ రేట్ చూస్తే 13.5 శాతం ఆరోజు పెరిగితే ఇప్పుడు 10.5 శాతంకు వచ్చాం. అంటే 3 శాతం తగ్గింది. మొత్తమ్మీద రూ.6 లక్షల 94 వేల కోట్ల మేర జీఎస్‌డీపీ కాంట్రిబ్యూషన్ తగ్గింది. దాని వల్ల మన రాష్ట్రానికి రావాలసిన ఆదాయం చూస్తే రూ.76,195 కోట్ల ఆదాయం తగ్గింది. సంపద సృష్టిస్తే ఆ సంపద వల్ల రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. వ్యక్తుల ఆదాయం పెరుగుతుంది. కొత్తగా పెద్ద పరిశ్రమలు రాలేదు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రూ.6,600 కోట్లు రిలీజ్ చేయలేదు. వాటిని ఉపయోగించుకోలేకపోయాం. తద్వారా పేదవారికి న్యాయం జరగలేదు. అమరావతి, పోలవరం, రోడ్లకి కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ తగ్గించారు. పారిశ్రామిక వ్యతిరేక విధానాలు అమలు చేశారు. 227 పరిశ్రమలకు భూములు కేటాయిస్తే వెనక్కి తీసుకుని వారిని తరిమేశారు. ద్రవ్యోల్బణం 2014-19లో 4.5 శాతం తగ్గితే , 2019-24లో 6.2 శాతం పెరిగింది. అంటే 1.7 శాతం అధికంగా ద్రవ్యోల్బణం నమోదయింది. పన్నులు విపరీతంగా పెంచారు. కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇసుక ఛార్జీలు పెంచారు. చివరికి చెత్త మీద కూడా పన్ను వేసి ప్రజలను ఇబ్బందికి గురిచేసిన దుస్థితి తెచ్చారని సీఎం చంద్రబాబు విమర్శించారు.

## ఆదాయం తగ్గింది..

ఆదాయం 13.2శాతం నుండి 9.5కి తగ్గింది. పేదవారికి ఉపయోగపడే కార్యక్రమాలేవీ గత ప్రభుత్వం చేయలేదని స్పష్టమవుతోంది. స్థానిక నిధులు,ఉద్యోగుల సేవింగ్స్, సీఎస్ఎస్ మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకుండా నిర్వీర్యం చేశారు. ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ సర్వీస్ పేరుతో 33సంస్థలు, సొసైటీలు, కంపెనీల ద్వారా అప్పులు చేసి నిధులు పక్కదారి పట్టించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరుతో అప్పులుచేశారు. ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారు. మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయాన్ని 25 ఏళ్లకు తాకట్టు పెట్టి అప్పులుతెచ్చి, పథకాలకు ఖర్చు చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. స్పెషల్ మార్జిన్ పేరుతో వ్యాట్ నుంచి నిధులు మళ్లించి, రూ.20,676 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్ ఖాతాలో వేశారు. అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్(ఏఆర్ఈటీ)వేసి రూ.14,275 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్‌కు మళ్లించి, అప్పుల చెల్లింపులకు జమచేస్తున్నారు. ఈ విధంగా 15 ఏళ్లపాటు నిధులు మళ్లించేలా ఏఆర్ఈటీ తీసుకువచ్చారు. కాస్తోకూస్తో ఎక్సైజ్ ఆదాయం వస్తే అప్పులు కట్టడానికి సరిపోయే పరిస్థితి తీసుకువచ్చారు. అందుకే..తాగండి, తాగించండి.. అంటూ మొత్తం ఊడ్చేసి వెళ్లిపోయారు. ఈ విధంగా వ్యాట్ బదులు స్పెషల్ మార్జిన్ వసూలు చేయొచ్చు,ఏఆర్ఈటీ విధించి..అప్పులు తెచ్చుకోవచ్చు అనే ఆలోచన ఇంతవరకూ ఎవరికీ వచ్చి ఉండదు. ఎంత అరాచకంఅంటే చెప్పటానికి మాటలు రావటం లేదని చంద్రబాబు విమర్శించారు.

## ప్రభుత్వ ఆస్తులు తాకట్టు

విశాఖలో ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారు. అందుకే మొన్న ఎన్నికల్లో విశాఖ పట్నం వాసులందరూ కాల్చి వాతలు పెట్టారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ 24ఎకరాలు రూ.359 కోట్లకు తాకట్టు పెట్టారు. డెయిరీ.. 30 ఎకరాలు, రూ.309 కోట్లకు తాకట్టు పెట్టారు. గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్ 17ఎకరాలు రూ.270 కోట్లకు తాకట్టుపెట్టాడు. కడాన.. పోలీస్ క్వార్టర్స్ 9ఎకరాలు, రూ.215 కోట్లకు తాకట్టు పెట్టారు.ట్రైనింగ్ అండ్ ప్రొడక్షన్ సెంటర్ ఆఫ్ డిసేబిల్డ్ వెల్ఫేర్.. పాపం వాళ్లను కూడా అమ్మేశాడు.19ఎకరాలు రూ.157 కోట్లకు తాకట్టుపెట్టారు. ఈఈ బంగ్లా 10 ఎకరాలు రూ.203కోట్లు, ఆర్‌అండ్‌బీ క్వార్టర్స్ 3ఎకరాలు రూ.99కోట్లు, రైతుబజార్‌ను కూడా వదిలిపెట్టలేదు. 4ఎకరాలుంటే రూ.90 కోట్లకు తాకట్టు పెట్టాడు.సర్క్యూట్ హౌస్.. 3 ఎకరాలు రూ.81 కోట్ల కు పెట్టాడు. పీడబ్ల్యూడీ ఆఫీస్ 4ఎకరాలు రూ.79 కోట్లు, సెరికల్చర్ 6ఎకరాలు రూ.47 కోట్లు, తహసీల్దార్ ఆఫీస్, సీతమ్మధార ఒక ఎకరా రూ.34 కోట్లు. విశాఖపట్నంలో ఆస్తులు తాకట్టు పెట్టి రూ.1,941 కోట్లు అప్పులు తెచ్చారు. రూ.40వేల కోట్ల విలువైన ఆస్తుల్ని కబ్జా చేశారు. విశాఖను రాజధాని చేస్తామంటూ దారు ణంగా దోచేశారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు.

స్థానిక సంస్థల డబ్బులను రూ.3,142 కోట్లు మళ్లించేశారు. డిస్కమ్స్‌లో మొత్తం రూ.2,166 కోట్లు మళ్లించారు. ఉద్యోగుల పొదుపు సొమ్ము రూ.5,243 కోట్లు మళ్లించారు. ఏపీజెన్‌కో, ఏపీ ట్రాన్స్ కో, డిస్కమ్‌ల ఉద్యోగుల పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్.. రూ.3,143 కోట్లు మళ్లించి ఏపీఎస్‌బీసీఎల్ బాండ్స్ లో ఇన్వెస్ట్ చేశారు. దీనివల్ల ప్రతి సంవత్సరానికి రూ.25.40 కోట్లు నష్టం వస్తుంది. పదేళ్లకు బాండ్స్ ఇచ్చారు. అంటే ఆ ఉద్యోగులకు మొత్తం పదేళ్లకు రూ.250 కోట్లు నష్టం వస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## అభయ హస్తం

డ్వాక్రా మహిళలు రూపాయి రూపాయి పొదుపు చేసుకుని రూ.2,100 కోట్లు అభయ హస్తం పథకంలో పెట్టారు. దాంట్లోంచి వారికి నెలకు రూ.500 పెన్షన్ వస్తుంది. ఆ డబ్బు కూడా కూడా తీసుకుని కొట్టేసి, ఖర్చు పెట్టేశారు.

ఆదాయం కంటే ఖర్చులు బాగా పెరిగాయి. అందుకనే 2019-20లో ఖర్చులకి ఆదాయానికి 27 శాతం లోటు ఉంది. 2020-21లో 43 శాతం, 2021-22లో 31 శాతం, 2022-23లో 37 శాతం, 2023-24లో 30 శాతం లోటు ఉంది.

## అప్పుల భారం

రాష్ట్రంపై మోయలేని అప్పుల భారం మోపారు. 2019, మార్చి 31కి రాష్ట్ర అప్పులు రూ.3,75,295 కోట్లు ఉంటే.. ఇప్పటికి వచ్చిన లెక్కల ప్రకారం ఈ ఏడాది జూన్ 12వ తేదీకి మన రాష్ట్ర అప్పు రూ.9,74,556 కోట్లు ఉంది. ఈ లెక్కలు ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. రూ. 9 లక్షల 74 వేల కోట్ల అప్పులు చేశారు. తలసరి అప్పు రూ.74,790 నుండి రూ.1,44,336కు పెరిగింది.

గవర్నమెంట్ అప్పులు రూ.4,38,278 కోట్లు, పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ రూ.80,914 కోట్లు, కార్పొరేషన్ అప్పులు రూ.2,48,677 కోట్లు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ రూ.36,000 కోట్లు, పవర్ సెక్టార్ రూ.34,267 కోట్లు, వివిధ రకాల బిల్లుల బకాయిలు రూ.1,13,244 కోట్లు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ. 21,980 కోట్లు, సింకింగ్ ఫండ్ బకాయిలు రూ.1,196 కోట్లు. వీటన్నింటికీ బిల్స్ సిద్ధంగా ఉన్నాయి. అయినా బకాయిలు పెట్టి గడిపేశారు. వాళ్లను ఏమనాలో కూడా అర్థం కావటంలేదు.

## డిపార్ట్‌మెంట్‌ల వారీగా బకాయిలు

ఆర్థికశాఖలో: రూ.19,549 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు: రూ.19,324 కోట్లు, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్ మెంట్: రూ.14,613 కోట్లు, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్: రూ.11,859 కోట్లు, హౌసింగ్: రూ.7,802 కోట్లు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్: రూ.7,729 కోట్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్: రూ.7,610 కోట్లు, హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్: రూ.6,486 కోట్లు, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్: రూ.5,677 కోట్లు, సోషల్ వెల్ఫేర్: రూ.5,443 కోట్లు, సెకండరీ ఎడ్యుకేషన్: రూ.5,435 కోట్లు, ఎనర్జీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: రూ.5,191 కోట్లు, బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్: రూ.2,965 కోట్లు, ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ రూ.2,574 కోట్లు, అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ కార్పొరేషన్ రూ.2,384 కోట్లు, రెవెన్యూ రూ.1,263 కోట్లు, ఇతరమైనవి రూ.9,318 కోట్లు.. మొత్తం రూ.1,35,224 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. ఇవి మామూలు అప్పులు కాదు. ఎప్పుడో దీర్ఘకాలంలో చెల్లించాల్సిన అప్పులు లాంటివి కావు.

ఇప్పటికిప్పుడు చెల్లించాల్సిన అప్పులు ఇవి. ఇవి కూడా మనకు తెలిసిన బకాయిలు. ఇంకా డబ్బులు రావాల్సిన వాళ్లు వచ్చి చెబితే లెక్కేసుకోవాలి. మన ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఇప్పుడు ఆ పనే చేస్తోందని సీఎం చంద్రబాబు చెప్పారు.

పెండింగ్ బిల్లులపై కోర్టుల్లో వేలాది కేసులు ఉన్నాయి. రూ.3,542 కోట్ల కోసం మొత్తం 24,988 రిట్స్ ఫైల్ చేశారు. లీగల్ వ్యవహారం అంటే లాయర్లను పెట్టుకోవడం ఒక కోణం. ఐఏఎస్ ఆఫీసర్ని, సీఎస్‌ని లేకపోతే సీనియర్ ఆఫీసర్ ను పిలిపించి కోర్టు హాల్లో నిలబెట్టి కోర్టులు ఇచ్చిన ఆర్డర్ అమలు చేయనందున జైలుకు పంపించిన సందర్భాలు ఉన్నాయి. ఒక దుర్మార్గుడి పాలనలో అధికార యంత్రాంగం ఏవిధంగా నిర్వీర్యమైపోతుంది, అధికారులు కూడా చేయని తప్పులకు ఏవిధంగా మానసిక క్షోభ అనుభవిస్తారో మనకు తెలుస్తోందని చంద్రబాబు అవేదన వ్యక్తం చేశారు.

## భారీగా తగ్గిన మూలధన వ్యయం

ఎప్పుడు కూడా మూలధన వ్యయం చాలా ముఖ్యం. ఆదాయం రావాలంటే రెవెన్యూ వ్యయం తప్పనిసరిగా ఉంటుంది. ఉద్యోగులకు జీతాలివ్వాలి. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. ఇవి తప్పవు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో మూలధన వ్యయం చూస్తే దగ్గర, దగ్గర ఐదేళ్లలో 2014-19 కంటే 60 శాతం తగ్గిపోయింది. దాంతో రాష్ట్ర ఆదాయం తగ్గిపోయింది. ఒక్క శాతం గ్రోత్ వస్తే రూ.15 వేల కోట్ల ఆదాయం అదనంగా వస్తుంది. 5 శాతం పెంచుకోగలిగితే రూ.75 వేల కోట్లు వస్తుంది. నిన్న కేంద్రం రూ.15 వేల కోట్లు అప్పుకానీ ఏదైనా కానీ మన అమరావతికి ఇస్తే మనం సంబరపడిపోయాం. మనం సంపాదించుకోలేక పోతున్నామనేందుకు ఇదొక నిదర్శనం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు కూడా విడిపోయినప్పుడు కొన్ని అననుకూలతలు ఉన్నా 2018-19కి బ్యాలెన్స్ చేస్తూ ముందుకుపోయాం. ఈ రోజు తెలంగాణను అందుకోలేనంతగా వెనక్కి వెళ్లిపోయామని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఐదేళ్లలో కోలుకోలేని నష్టం

ఐదేళ్లలో జరిగిన నష్టం చాలా తీవ్రంగా ఉంది. జలవనరుల విభాగంలో 2014-19లో రూ.47,838 కోట్లు పెడితే వైసీపీ ప్రభుత్వం రూ.20వేల కోట్లు ( 57 శాతం తగ్గుదల) కూడా పెట్టలేదు. ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ విభాగంలో 2014-19లో రూ.8,868 కోట్లు పెడితే వీళ్లు పెట్టింది రూ.1,357 కోట్లు ( 85 శాతం తగ్గుదల). అందుకే ఏ రోడ్ చూసినా గుంతలే. రోడ్ మీద ఎక్కడా మట్టి అనేది వేయలేదు ఈ ఐదేళ్లలో. అందువల్లనే మొత్తం నాశనమైపోయాయి. సోషల్ వెల్ఫేర్ లో 2014-19లో రూ.1,045 కోట్లు పెడితే వాళ్లు రూ.405 కోట్లే పెట్టారు. విమెన్, చిల్డ్రన్, డిఫరెంట్లీ ఏబుల్డ్ అండ్ సీనియర్ సిటిజన్స్ కోసం రూ.357 కోట్లు పెడితే వాళ్లు రూ.186 కోట్లు పెట్టారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ కి 2014-19లో రూ.289 కోట్లు పెడితే వైసీపీ ప్రభుత్వం ఒక్క పైసా పెట్టలేదు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కు 2014-19లో రూ.1.142 కోట్లు పెడితే 2019-24లో రూ. 965 కోట్లు పెట్టారు. ట్రైబల్ వెల్ఫేర్ కోసం 2014-19లో రూ.609 కోట్లు పెడితే 2019-24లో రూ.229 కోట్లు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కు 2014-19లో రూ.732 కోట్లు పెడితే వైసీపీ వాళ్లు పెట్టింది రూ.372 కోట్లు..

- (మిగతా వివరాలు 4లో)

చైతన్యరథం

# మడ అడవుల విధ్వంసంపై చట్టపరంగా కఠిన చర్యలు

- మాంగ్రూవ్ సెల్ ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ
- కేంద్ర ప్రభుత్వ సహకారంతో మడ అడవుల విస్తీర్ణం పెంచుతాం
- గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల కోసం 110 ఎకరాల మడ అడవుల్ని తొలగించింది
- ఈ అంశంపై ముఖ్యమంత్రితో చర్చిస్తాం
- తీర ప్రాంత పరిరక్షణలో మడ అడవుల పాత్ర కీలకం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

అమరావతి(చైతన్యరథం): తీర ప్రాంత పరిరక్షణలో మడ అడవుల పాత్ర వెలకట్టలేనిది.. మానవ తప్పిదాలు మడ అడవుల పాలిట శాపంగా పరిణమిస్తున్నాయి.. వీటి పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.. మడ అడవులను విధ్వంసం చేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొంటామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మడ అడవుల పరిరక్షణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రత్యేక అధికారులను నియమించి, రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు.



అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని రాష్ట్ర అటవీశాఖ కార్యాలయం అరణ్య భవన్ లో అటవీశాఖ ఉన్నతాధికారులతో పవన్ సమావేశం అయ్యారు. మడ అడవుల రక్షణ, విస్తీర్ణం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపై నాకు ఉన్న ప్రత్యేకమైన ఆసక్తే అటవీశాఖ ఎంచుకోవడానికి కారణం అన్నారు. పర్యావరణానికి ఎవరు హాని కలిగించినా దానిపై పోరాటం చేస్తూ ఉండేవాడిని. మడ అడవులు జీవ వైవిధ్యానికి ప్రతీకలు. ప్రకృతి సౌందర్యంతో పాటు ఎన్నో రకాలు వన్యప్రాణులకు అవాసాలుగా ఉంటున్నాయి. మడ అడవులు ప్రకృతి విపత్తుల నుంచి మానవాళికి రక్షణ కవచంగా ఉన్నాయి. మడ అడవులు ప్రకృతి ప్రసాదిత వరాలు. తుఫానులు, సునామీల నుంచి తీర ప్రాంతాలను కాపాడడం, వాతావరణ మార్పుల నుంచి ఉపశమనం కల్పించడం వంటి అంశాల్లో మడ అడవుల పాత్ర కీలకం. జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడానికి మడ అడవులు అవసరం. ఈ అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు.

### ప్రభుత్వ భూముల్లో ఉంటే అటవీ శాఖ పరిధిలోకి...

గతంలో కోరింగ మడ అడవుల వ్యవహారం నా దృష్టికి వచ్చింది. గత ప్రభుత్వం 110 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఉన్న మడ అడవులు తొలగించి గృహ నిర్మాణానికి ఇచ్చింది. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునే దిశగా ఆలోచన చేస్తాం. ప్రభుత్వ భూముల్లో మడ అడవులు ఉంటే వాటిని అటవీ భూములుగా గుర్తించే విధంగా చర్యలు చేపడతాం. అటు ప్రసార మాధ్యమాల ద్వారా మడ అడవుల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పవన్ కళ్యాణ్ అన్నారు.

ఐదేళ్లలో 700 హెక్టారులు లక్ష్యం

ప్రస్తుతం రాష్ట్రంలో 405 చ.కి.మీ. మేర మడ అడవులు ఉన్నాయి. ప్రభుత్వ రెవెన్యూ భూముల్లో మరో 100 చ.కి.మీ. మేర మడ విస్తరించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'మంగ్రూవ్ ఇనీషియేటివ్ ఫర్ షోర్ లైన్ హబిటెట్స్ అండ్ టాంజిబుల్ ఇన్కమ్స్ (మిస్టీ)' ద్వారా రాబోయే అయిదేళ్లలో 700 హెక్టార్లలో మడ అడవుల విస్తీర్ణాన్ని పెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాము. 50శాతం కేంద్రం నిదులు ఇస్తుంది. 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాము. మడ అడవుల పరిరక్షణ, అభివృద్ధి, అక్కడి ప్రజల జీవనోపాధుల మెరుగు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకొంటున్నామని పవన్ చెప్పారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరాము, అటవీశాఖ దళపతి చిరంజీవి చౌదరి, వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ ఎ.కె.నాయక్, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి శరవణన్. ఉన్నతాధికారులు శాంతిప్రియా పాండే, రాహుల్ పాండే, సుమన్, ఆర్పీ కజూరియా, రేవతి, శ్రీనివాస రెడ్డి, భరణి, ఎమ్మెస్ స్వామినాథన్ ఫౌండేషన్ ప్రతినిధి రామ సుబ్రమణియం, తదితరులు పాల్గొన్నారు.

---

# సెంట్రల్ డివైడర్లలో ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలి



- వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు తాగునీటి పరీక్షలు
- అన్న క్యాంటీన్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేయించాలి
- టౌన్ ప్లానింగ్ పై ఫిర్యాదులు రాకుండా చూడాలి
- మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ దిశానిర్దేశం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో రోడ్ల పై సెంట్రల్ డివైడర్‌లలో ఉన్న అన్ని రకాల ఫ్లెక్సీలను తక్షణం తొలగించాలని అధికారులకు మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన పలు మున్సిపల్ కార్పొరేషన్‌ల కమిషనర్ లతో మంత్రి నారాయణ శుక్రవారం పరిచయ సమావేశం ఏర్పాటు చేశారు...మున్సిపల్ కార్పొరేషన్ లను ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలని దానిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కమిషనర్ల తో పాటు స్వచ్చాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ హరినారాయణన్, టిడ్కో ఎండీ సాయి కాంత్ వర్మ పాల్గొన్నారు. ఆయా కార్పొరేషన్ల లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర సమస్యలు, టిడ్కో ఇళ్ల నిర్మాణాలపై మంత్రి సూచనలు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో రోడ్ల పై సెంట్రల్ డివైడర్ లలో ఎక్కడా ఎలాంటి ఫ్లెక్సీ లు ఉండవని...రాష్ట్రంలో కూడా అదే విధానం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. సెంట్రల్ డివైడర్ లలో ఉండే ఫ్లెక్సీల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్వచ్చాంధ్ర కార్పొరేషన్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను కార్పొరేషన్లలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.మురుగు నీటిని శుద్ధి చేసి బయటకు పంపించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి కార్పొరేషన్ లలో పార్కులు, సెంట్రల్ డివైడర్లు, రోడ్లపై గుంతలు, మురుగు కాలువల్లో సిల్ట్ తొలగించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. అమృత్ -1,అమృత్ -2 నిధులను వినియోగించుకోవాలన్నారు. తక్కువ నిధులతో ఎక్కువ ప్రయోజనాలు కనపడేలా చర్యలు తీసుకోవాలన్నారు..

మరోవైపు అన్న క్యాంటీన్ ల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు 15 న కనీసం వంద అన్న క్యాంటీన్ ల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు పనులను ప్రతి రోజూ రివ్యూ చేయాలని పురపాలక శాఖ కమిషనర్ హరి నారాయణన్‌కు సూచించారు. ప్రతి రోజూ తాగు నీటి శుద్ధత పరీక్షలు నిర్వహించి ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు.. వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు(స్టెరిలైజేషన్)చేయించాలన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం పై పూర్తి దృష్టి పెట్టాలన్న మంత్రి...ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. 2014-2019 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పుడు మున్సిపాలిటీలకు మంచి పేరు వచ్చిందన్న మంత్రి...ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. తిరిగి మున్సిపల్ కార్పొరేషన్ లకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలని సూచించారు.

ఎనిమిది మున్సిపల్ కార్పొరేషన్‌లలో టిడ్కో ఇళ్ల పరిస్థితిపై పలు సూచనలు చేశారు. త్వరితగతిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు.

ఈ సమావేశంలో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్ కుమార్, కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ భావన, రాజమహేంద్రవరం కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హెచ్. ఎం.ధ్యాన చంద్ర, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, కడప కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ తో పాటు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్ పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల ఆర్థిక అరాచకం

(3వ పేజీ తరువాయి)

మనం రూ.1,35,106 కోట్లు అప్పు తెస్తే రూ.79,913 కోట్లు కేవలం మూలధన వ్యయం కోసమే ఖర్చు చేశాం.అంటే 59.15 శాతం. వీళ్లు చేసిన అప్పు రూ.3,06,606 కోట్లుగా రికార్డుల్లో చూపించారు. అందులో మూలధన వ్యయం కేవలం రూ.69,117 కోట్లు. అంటే 22.54 శాతానికి తగ్గిపోయింది. అందువల్లే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడి ఆదాయానికి భారీగా గండిపడింది. ఇదొక విషవలయం. మనం సంక్షోభంలో చిక్కుకున్నాం. మన క్రెడిబులిటీ ఉంటే, రేటింగ్ బాగుంటే వడ్డీ తక్కువ ఉంటుంది. క్రెడిబిలిటీ బాగా లేకుంటే వడ్డీ పెంచుకుంటూ పోతారు. అదే ఇక్కడ జరిగింది. ఒక్కోచోటన 2 శాతం, 3 శాతం, 4 శాతం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. ఆ విధంగా మనకు అప్పులు కట్టడం, వడ్డీ కట్టడం చాలా సమస్యగా తయారవుతుంది.

ఒక పక్క మూలధన వ్యయం తగ్గటంతో రాష్ట్ర ఆదాయం తగ్గింది. మరోపక్కన అధిక వడ్డీకి అప్పులు తెచ్చారు. ఎప్పటికప్పుడు సమస్య తీవ్రమయిందే కానీ, తగ్గలేదు. దీంతో ఆస్తులు తాకట్టు పెట్టారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా నిధులు ఇవ్వలేక, వచ్చిన కేంద్ర నిధులను కూడా దారి మళ్లించారు. చివరికి కేంద్రం బ్లాక్‌లిస్ట్‌లో పెట్టే పరిస్థితి తీసుకొచ్చారు. హౌసింగ్ కానీ, ఎస్సీ కార్పొరేషన్ కానీ, ఏదైనాసరే అన్నింట్లో ఇదే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పారు.

### ఆదాయం తక్కువ.. చెల్లింపుల ఎక్కువ

2014-19లో వాటర్ టారిఫ్ రూ.40 ఉంటే 2019-24లో అది రూ.120. ఇసుక అప్పుడు ఫ్రీ ఉంటే వైసీపీ హయాంలో టన్ను రూ.475. జీఎస్‌డీపీ రేషియో 2014-19లో 44 శాతంగా ఉంటే 2019-24లో 53 శాతం. గత ప్రభుత్వ విధానాల వల్ల ఎక్కువగా అప్పుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి. మనకు వచ్చే రూ.72వేల కోట్ల ఆదాయం నుంచి అప్పులు కట్టాలి, వడ్డీలు కట్టాలి. ఆ పైన జీతాలు, పెన్షన్లు అన్నింటికీ ఖర్చు పెట్టాలి.

ప్రతి నెలా లోటు రూ.19,107 కోట్లు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకాయనకు ఆస్తుల విలువ రూ.100 కోట్లు పెరిగింది.. ఆయన రూ.1 కోటి అన్న క్యాంటీన్లకు విరాళంగా ఇచ్చాడు. గత ఐదేళ్లలో రూ.32 వేల కోట్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. అయినా విద్యుత్ రంగం ఒక లక్షా 29 వేల కోట్ల అప్పుల ఊబిలో ఉంది. ప్రజా వేదికను కూల్చేశారు.. ఒక వ్యక్తి విలాసం, పైశాచికం కోసం రూ.500 కోట్లతో రిషికొండలో ప్యాలెస్ కట్టారు. 36 మందిని చంపేశారని ఆరోపిస్తున్నారు.. ఆ 36 మంది పేర్లు ఇవ్వమని అడిగితే పారిపోతారు. ఒక చెత్త పేపర్ పెట్టుకున్నా, ఆ పేపర్‌లో రాసుకుంటా, జనాన్ని నమ్మిస్తా అంటున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు.

### సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం

బాధ, ఆవేదన ఉంది.. మనం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పాం. పరిస్థితి చూస్తుంటే భయమేస్తోంది.. ముందుకు కదల్లేకపోతున్నాం. నాయకుడు ప్రజల్లో ఉండాలి, బాధ్యతగా ఉండాలి..మనం ప్రజాధనానికి ట్రస్టీలం మాత్రమే.. పెత్తందారులం కాదు. గత ఐదేళ్లలో లేనివిధంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేకంగా బడ్జెట్‌లో ఒక పేరా పెట్టి రాష్ట్ర పునర్నిర్మాణానికి ముందుకొస్తామని చెప్పింది. ఇచ్చిన హామీల మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. పింఛన్లను రూ.4వేలకు పెంచాం. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం, స్కిల్ సెన్సస్ పెట్టాం. ప్రపంచంలోనే ఎక్కడా చేయనివిధంగా చేస్తున్నాం. ఇదొక గేమ్ ఛేంజర్ అవుతుంది. అగస్ట్ 15వ తేదీన అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నాం. తొలుత 100 కేంద్రాలలో రూ.5 లకే అన్నం పెట్టే అన్న క్యాంటీన్లకు శ్రీకారం చుడుతున్నాం. ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చాం.. మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ లో అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయి.

కేంద్రం నుంచి నిధులు రావాలి. మనం కూడా కష్టపడాలి. మన దగ్గర డబ్బుల్లేవు కానీ, ఆలోచనలు, అనుభవాలు ఉన్నాయి. హైదరాబాద్ నగరాన్ని పైసా ఖర్చు లేకుండా బ్రహ్మాండమైన నగరంగా చేశాం. మిత్రుడు పవన్ కళ్యాణ్ కు పట్టుదల ఉంది. అదే మనల్ని ముందుకు నడిపిస్తుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ - 2047 లక్ష్యంగా పెట్టుకున్నారు. మనం కూడా 2047కి ఒక విజన్ తయారు చేశాం. క్రియేటివ్ అడ్మినిస్ట్రేషన్ జరగాలి.. సంపద సృష్టించే మార్గాలు కావాలి. దేశంలో 16 లేన్లతో రహదారులు వస్తున్నాయి.. ఇలాంటి వినూత్న ఆలోచనలు చేయాలి. అవుట్ ఆఫ్ బాక్స్ థింకింగ్ చేస్తే తప్ప ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లలేం. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి.. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గించే వ్యవస్థ ఉండాలని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

# వరద బాధితులను ఆదుకుంటాం

◆ దెబ్బతిన్న ప్రతి రైతుకూ సాయం
◆ ఇళ్లు నీట మునిగిన ప్రతి కుటుంబానికి రూ.3 వేల తక్షణ సాయం
◆ 1.06 లక్షల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది
◆ నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం
◆ శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన

అమరావతి (చైతన్యరథం): వరదలకు దెబ్బతిన్న ప్రతి రైతునూ తమ ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన ప్రజలను, రైతులను తమ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని ప్రకటించారు. వరదబాధిత ప్రాంతాలకు వెళ్లి అక్కడ బాధితులను పరామర్శించి, నష్టం అంచనాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనితలను ఆదేశించారు. ఆయా జిల్లాల మంత్రులు కూడా తమ ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను సేకరించి అందజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వర్షాలు, వరదలపై శాసన సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఈ వరదల్లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మెట్ట ప్రాంతమైనప్పటికీ అక్కడ కూడా వరదల వల్ల కొంత నష్టం ఏర్పడింది. ప్రాథమిక అంచనాల మేరకు ఈ వరదల్లో 4,317 ఎకరాల్లో ఆకుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయి. 1.06 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారు. అదంతా కూడా వరద నీటి ముంపునకు గురైంది. 3,160 ఎకరాల్లో మొక్కజొన్న, 960 ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నష్టం అంచనాలన్నీ కేవలం ప్రాథమిక అంచనాలే. క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు ఈ నష్టం ఇంకా పెరిగే సూచనలున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో 273 ఎకరాల్లో పంటలు ఇప్పుడు కూడా నీళ్లలోనే మునిగిపోయి ఉన్నాయి. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది. గతంలో హుదుద్, తిత్లీ




తుపాన్లు వచ్చినప్పుడు కూడా ప్రజలకు సాయం చేశాం. ఇప్పుడు ఈ ఐదారు జిల్లాల్లో వచ్చిన విపత్తుల వల్ల నష్ట పోయిన వారందరికీ కూడా సాయం అందిస్తాం. వరద బాధితులందరికీ హామీ ఇస్తున్నా, ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం. వరదల్లో ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ పప్పు, లీటరు పామాయిల్, కేజీ బంగాళ దుంపలు, కేజీ ఉల్లిపాయలు ఇస్తున్నాం. అవి ఒకవైపు ఇస్తూనే, గతంలో ఎన్నడూ ఇవ్వని విధంగా ఎక్కడైతే ఇళ్లలోకి వరద నీరు పూర్తిగా వచ్చి చేరిందో, ఎవరైతే పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారో వాళ్లందరికీ ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తాం. నేనే స్వయంగా వెళ్లి వరద బాధితులను పరామర్శించాలని అనుకున్నా. కానీ నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీకి వెళ్లాల్సి ఉండటంతో కుదరడం లేదు. బాధితులను పరామర్శించడానికి తక్షణం వరదబాధిత ప్రాంతాలకు వెళ్లాలని మంత్రులు అనిత, అచ్చెన్నాయుడులను ఆదేశిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. వారి వెంట ఆయా జిల్లా మంత్రులు కూడా పర్యటనల్లో పాల్గొనాలి. బాధితులను పరామర్శించాలి, అక్కడ జరిగిన నష్టం అంచనాలు మంత్రులకు అందజేయాలి. ఏఏ పంటలు ఎంతమేర నీట మునిగాయి, ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత వరకు ఇవ్వొచ్చు, మళ్లీ రైతులు కోలుకోవాలంటే ఏం చేయాలి, ఏమివ్వాలనేది నాకు ఒకసారి వివరిస్తే ఆ ప్రకారం వాళ్లను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ఇక్కడ కురిసిన వర్షాల వల్ల వచ్చిన వరదలకంటే, ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల ఎక్కువ నీళ్లు రావడంతో గోదావరి జిల్లాల్లో ఎక్కువ ప్రాంతం ముంపునకు గురైంది. బాధితులను ఆదుకునే విషయంలో ఇప్పుడుండే నిబంధనలకు మించి, మరింత ఎక్కువ సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి సమయంలోనే ప్రభుత్వం సమర్థత ఏంటో, ప్రభుత్వం ఉదారత ఏంటనేది తెలుస్తుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## చదువుల తల్లికి మంత్రి లోకేష్ ఆర్థిక సాయం

### - వ్యక్తిగత నిధుల నుంచి ట్యూషన్ ఫీజు అందజేత

అమరావతి(చైతన్యరథం): లోకేషన్నా కష్టాల్లో ఉన్నానని అంటే చాలు... క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే పెద్దమనసు యువనేత నారా లోకేష్‌ను కోట్లాదిమంది ప్రజలకు ఆత్మబంధువుగా మార్చింది. అధికార పరిధిలో ఉన్నా, లేక పోయినా తమవంతు సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. ప్రజాదర్బార్ ద్వారా తమ వద్దకు వస్తున్న వారికి అవకాశమున్న మేర చేయూతనిస్తూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చిన కాకానికి చెందిన గండికోట కార్తీక ఉజ్బెకిస్థాన్‌లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (ఫిజీషియన్) 4వ సంవత్సరం చదువుతోంది. గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్య ద్వారా ఎటువంటి సాయం అందలేదు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన తమబిడ్డ చదువుకు సాయం అందించాల్సిందిగా ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజాదర్బార్లో వినతిపత్రం అందించారు. వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకోవాల్సిందిగా లోకేష్ వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది



ఆగస్టు 14వ తేదీ కల్లా కార్తీక 4వ సంవత్సరం ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాల్సిఉంది. విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్త మార్గదర్శకాలు తయారు కాకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఆ విద్యార్థినికి నేరుగా సాయం అందించే అవకాశం లేదు. దీంతో మంత్రి లోకేష్ స్పందిస్తూ కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ.1.43 లక్షలను సొంత నిధులనుంచి సమకూర్చాల్సిందిగా వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేష్ శుక్రవారం సాయంత్రం ఉండవల్లి నివాసంలో కార్తీకకు అందజేశారు. తొలుత ట్యూషన్ ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాలని, విదేశీవిద్య పథకానికి నూతన మార్గదర్శకాలు రూపొందించాక ప్రభుత్వం ద్వారా సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మెడిసిన్ విద్యార్థిని కార్తీక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నిబంధనలు అంగీకరించకపోయినా మనసుంటే మార్గం లేకపోదని నిరూపించారు మంత్రి నారా లోకేష్.

## రెడ్‌బుక్ తెరవకముందే జగన్ గగ్గోలు

### - మంత్రి లోకేష్ ఎద్దేవా

అమరావతి: తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్ లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఆవరణలో శుక్రవారం మీడియాతో లోకేష్ చిట్‌చాట్‌గా మాట్లాడుతూ రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ వెళ్లి గగ్గోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం రావటంపై స్పందించమని జగన్‌రెడ్డిని జాతీయ మీడియా కోరితే.. విజయసాయిరెడ్డి మాట్లాడతారంటూ తప్పించుకు వెళ్లిపోయారని గుర్తు చేశారు. రెడ్ బుక్ విషయంలో మాత్రం జాతీయ మీడియాను బతిమాలి పిలిపించుకుని మరీ ప్రచారం కల్పించారన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో రెండు ప్రెస్‌మీట్లు పెట్టిన



జగన్.. 11 సీట్లు వచ్చిన నెలలోపే ఐదు ప్రెస్‌మీట్లు పెట్టారని విమర్శించారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెబితే.. తాము వాస్తవాలు వివరిస్తాం కదా అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా చెబుతామన్నారు. . వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతులు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## బోడె ప్రసాద్, 12 మందిపై అక్రమ కేసు కొట్టివేత

గన్నవరం: తెలుగుదేశం పార్టీ నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసును కోర్టు కొట్టివేసింది. ఆ వివరాల్లోకి వెళ్తే.. గత సంవత్సరం ఫిబ్రవరి 20న కృష్ణా జిల్లా, గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై అప్పటి సీఎం జగన్‌రెడ్డి ఆదేశానుసారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, అనుచరులు దాడికి పాల్పడ్డారు. టీడీపీ కార్యాలయ ఆవరణలో ఉన్న కారుకు నిప్పంటించడంతో పాటుగా విచక్షణ రహితంగా పలు కార్లను, కార్యాలయంలోని సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా అప్పటి పెనమలూరు మాజీ ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బోడె ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, వైసీపీ మూకలు చేసిన దాడులను, జగన్‌రెడ్డి అరాచకాలను, వంశీ అనుచరుల దాడులను ఖండించారు. దీనిపై బోడె ప్రసాద్‌తో పాటుగా టీడీపీ నాయకులు గరిమెళ్ళ నరేంద్ర చౌదరి, పుట్టా సురేష్, పొట్లూరి వెంకట సుధీర్, పెందుర్తి శ్రీకాంత్, కంచర్ల సూర్యప్రకాష్, యార్లగడ్డ మోహన్‌కృష్ణ, అట్లూరి శ్రీనివాస్, కొలుసు వరప్రసాద్, మేకల కోటేశ్వరరావు, పిడికిటి సతీష్ బాబు, కుందేటి రఘుబాబులపై గన్నవరం పోలీస్ స్టేషన్లో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం 12 మందిపై గన్నవరం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా, సాక్షులను కోర్టు విచారించింది. నేరం రుజువుకాకపోవడంతో న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు కేసును కొట్టి వేస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. ఈ కేసులో టీడీపీ కేంద్ర కార్యాలయం ఆదేశానుసారం తమ వాదనలను బలంగా వినిపించిన టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులు సుంకర వెంకట సురేష్, శొంఠి వీరబాబులకు టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మరో గల్ఫ్ బాధితుడికి లోకేష్ ఆపన్న హస్తం

### సౌదీ నుంచి క్షేమంగా స్వస్థలానికి చేర్చిన వైనం

అమరావతి: నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోయి గల్ఫ్‌లో ఇబ్బందిపడుతున్న మరో బాధితుడికి మంత్రి నారా లోకేష్ ఆపన్న హస్తం అందించారు. సౌదీ అరేబియాలో దుర్భర జీవితం గడుపుతున్న వీరేంద్ర కుమార్‌ను లోకేష్ కాపాడారు. మంత్రి ఆదేశాలతో ఆయన్ను ఎడారి నుంచి స్వస్థలానికి తీసుకొచ్చే ఏర్పాట్ల బాధ్యతను ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం తీసుకుంది. నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయి దుర్భర జీవితం గడుపుతున్నానంటూ ఇటీవల వీరేంద్రకుమార్ ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. ఖతార్లో ఉద్యోగం ఇప్పిస్తామని మోసగించి సౌదీలోని ఎడారిలో ఒంటెల మధ్య తనని పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బతకలేక పోతున్నానని చెప్పారు.వీరేంద్ర వీడియో చూసి స్పందించిన మంత్రి నారా లోకేష్.. ధైర్యంగా ఉండాలని, స్వస్థలానికి తిరిగి తీసుకొచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈక్రమంలో ప్రస్తుతం బాధితుడిని స్వస్థలమైన కోనసీమ జిల్లాలోని ఇసుకపూడికి తీసుకువస్తున్నారు. వీరేంద్ర శుక్రవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సోదరి లక్ష్మితో పాటు స్నేహితులు,కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. తనను రక్షించిన మంత్రి లోకేష్, తెలుగుదేశం ఎన్నారై విభాగానికి వీరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. వీరేంద్రను స్వస్థలానికి తీసు కురావటం లో వేమూరు రవికుమార్, రావి రాధాకృష్ణ, ఖలీద్ సైఫుల్లా సహకరించారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# పూర్ జగన్!

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

### కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం

# ఏపీకి కొత్త ఆక్సిజన్

నీరుకొండ ప్రసాద్

[illegible]

**కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రాధాన్యతను ఒకసారి పరిశీలిస్తే విశాఖ- చెన్నై పారిశ్రామిక కారిడార్, హైదరాబాద్- బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులివ్వనుంది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించనుంది. ప్రజారాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా సహా 8 వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి గ్రాంటు కింద జిల్లాకు ఏడాదికి రూ.40 కోట్ల చొప్పున రూ.320 కోట్లు ఇవ్వనుంది. పూర్వోదయ ప్రణాళికలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయ, సంస్కృతి, చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేసి తద్వారా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేయనుంది. కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.50,474.64 కోట్లు కేటాయింపు రానుంది. విశాఖ స్టీల్‌కు రూ.620 కోట్లు, విశాఖలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీకి రూ.168 కోట్లు, విశాఖపట్నం పోర్టుట్రస్ట్‌కు రూ.150 కోట్లు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టుకు...ఏడాది నుంచి రూ.150 కోట్లు. ఏపీ ఇరిగేషన్ అండ్ లైవ్లీహుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు [illegible] నుంచి రూ.300 కోట్లు.**

# మహిళల సంక్షేమం, ఆర్థిక బలోపేతమే లక్ష్యం

- మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు
- ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కుప్పంలో త్వరలో ఉచిత డీఎస్సీ కోచింగ్
- హైదరాబాద్ మాదిరిగా ఐఏఎస్ ఉచిత కోచింగ్‌పై దృష్టి పెడతాం
- కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా స్కూలు ఏర్పాటుకు చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు
- కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన భువనేశ్వరి





కుప్పం (చైతన్యరథం): మహిళల సంక్షేమం, వారిని ఆర్థికంగా బలోపేతం చేయటమే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్టు ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. కుప్పం పట్టణంలో నియోజకవర్గ మహిళల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఎన్టీఆర్ ట్రస్టు తరపున భువనేశ్వరి ఏర్పాటు చేశారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఎన్టీఆర్ ట్రస్టు సిబ్బందితో కలిసి శుక్రవారం భువనేశ్వరి ప్రారంభించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. తదనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో భువనేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టును సేవా భావంతో చంద్రబాబు స్థాపించారన్నారు. చంద్రబాబు ఏ స్ఫూర్తితో ట్రస్టును స్థాపించారో...ఆ స్ఫూర్తిని నేను, నా సిబ్బంది ముందుకు తీసుకెళుతున్నాము. కుప్పంలో ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఏర్పాటు చేశాము. మహిళలకు బట్టలు కుట్టడం నేర్పిస్తే వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడతారని మేం భావిస్తున్నాం. కేవలం కుట్టు మిషన్లతోనే మేము ఈ కార్యక్రమాలు ఆపడం లేదు...మరిన్ని ఆలోచనలు ఉన్నాయి.

బట్టల ఫ్యాక్టరీల వారితో మేం మాట్లాడుతున్నాం...వారికి ఏ మోడల్ బట్టలు కావాలో వాటిని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో శిక్షణ పొందిన వారితో కుట్టించి ఫ్యాక్టరీకి అమ్మేలా చర్యలు తీసుకుంటున్నాం. వైర్ బుట్టలు, ఇతర చేతి పనులు వేటిలో మహిళలకు ఆసక్తి ఉంటుందో వాటిలో కూడా శిక్షణ ఇచ్చి ముందుకు తీసుకెళతాం. శిక్షణ తీసుకున్న మహిళలకు కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి వారిని మరింత ముందుకు తీసుకెళతాం. మహిళలు తాము సంపాదనపై సంతృప్తి చెందేలా మేం చర్యలు తీసుకుంటాం. ఆ స్థాయిలో సంపాదించేలా చర్యలు తీసుకుంటాం.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. మహిళలకు బాసటగా నిలబడతాం. కుప్పం నియోజకవర్గంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా స్కూలు ఏర్పాటు చేస్తాం. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తాం. కుప్పం నియోజకవర్గంలో నిరుద్యోగ మహిళలకు ఉపయోగ పడుతుందనే ఉద్దేశంతో ఉచితంగా డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్ లో పెట్టిన విధంగా ఉచిత ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ను కుప్పంలో పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని భువనేశ్వరి చెప్పారు.

### తిరుపతి ఎయిర్‌పోర్టుకు

## శ్రీ వేంకటేశ్వరుడి పేరు

- కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు
- లోక్‌సభలో సభ్యుల ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం

న్యూఢిల్లీ: ఏపీలోని తిరుపతి ఎయిర్‌పోర్టు పేరును శ్రీ వేంకటేశ్వర ఎయిర్‌పోర్టుగా మార్చాలని ఏపీ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు లోకసభ లో ఒక ప్రశ్నకు పౌరవిమానయాన సహాయ మంత్రి మురళీధర్ మొహొల్ లిఖితపూర్వ కంగా సమాధాన మిచ్చారు. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలోని మరో రెండు ఎయిర్‌పోర్టుల పేర్లను మారుస్తూ ప్రతిపాదించిందని వెల్లడించారు. 10 రాష్ట్రాలలో 22 ఎయిర్‌పోర్టుల పేర్ల మార్పు కోసం ప్రతిపాదనలు అందినట్టు వెల్లడించారు. దర్భంగా ఎయిర్‌పోర్టు విద్యాపతి ఎయిర్‌పోర్టుగా మార్చాలని బీహార్ ప్రభుత్వం కోరింది. ఉత్తరప్రదేశ్, హర్యానా, కర్నాటక, మధ్యప్రదేశ్, మణిపూర్, ఉత్తరాఖండ్, పంజాబ్, మహారాష్ట్రలూ ఈ జాబితాలో ఉన్నాయి.

## పాఠశాల గోడ కూలి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.5 లక్షల సాయం

- ప్రకటించిన మంత్రి లోకేష్
- ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన
- తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

అమరావతి(చైతన్యరథం): నెల్లూరులోని కేవీఆర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న గోడ కూలి 9వ తరగతి విద్యార్థి గురు మహేంద్ర మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించడం జరిగింది. నాడు-నేడు పనులు జరుగుతున్న చోట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించామన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన వైసీపీ ఎమ్మెల్సీ జకియా ఖానం

అమరావతి(చైతన్యరథం): శాసనమండలి లాబీలో మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ జకియా ఖానం కలిశారు. ఇప్పటికే మంత్రి ఫరూక్‌తో భేటీ అయిన జకియా ఖానం, తాజాగా లోకేష్‌ని కుటుంబసభ్యులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జగన్ సహా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్టసభల్ని బహిష్కరించినా, జకియా ఖానం మండలికి హాజరవుతున్నారు. త్వరలో ఆమె తెలుగుదేశంలో చేరుతున్నారంటూ పార్టీ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

# భువనమ్మకు కుప్పం ప్రజల వినతుల వెల్లువ

- 4 రోజుల్లో 977 వినతులు
- అత్యధికం భూ సమస్యలకు సంబంధించినవే
- ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన భువనేశ్వరి

కుప్పం (చైతన్యరథం): కుప్పం నియోజక వర్గంలో నారా భువనేశ్వరి 4రోజుల పర్యటన బిజీబిజీగా సాగింది. బెంగళూరు విమానాశ యం నుండి రోడ్డు మార్గంలో వచ్చిన భువనేశ్వరికి కర్ణాటక, ఏపీ సరిహద్దు వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకడంతో ప్రారంభమైన పర్యటన ఆద్యంతం ఓ పండుగ వాతావరణంలో సాగింది. మొదటిరోజు గుడిపల్లి మండలం కమ్మగుట్టపల్లి, కంచిబందార్లపల్లి, గుత్తార్లపల్లి, కోటపల్లి గ్రామాల్లో భువనేశ్వరి పర్యటించారు. ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించారు. తొలిరోజు పర్యటనలో భువనేశ్వరికి 202 విన తులు వచ్చాయి. రెండవరోజు కుప్పం రూరల్ మండలం, ఎన్.కొత్తపల్లి, నడుమూరు, పైపా ళ్యం, ఉర్ల ఓబనపల్లి, గుండ్లనాయనపల్లి గ్రామా ల్లో భువనేశ్వరి పర్యటించారు. రెండవ రోజు పర్యటనలో 310 వినతులు వచ్చాయి. మూడవ రోజు శాంతిపురం మండలం, సోమాపురం, కర్ల గట్ట, బొడుగుమాకులపల్లి అదేవిధంగా రామ కుప్పం మండలం, ఆవులకుప్పం, నారాయణ పురం తండా,అరిమానిపెంట, వీర్నమల గ్రామా ల్లో పర్యటించారు.

మూడవ రోజు పర్యటనలో 345 వినతి పత్రాలు వచ్చాయి. నాల్గవ రోజు కుప్పం టౌన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా టౌన్ ప్రజలు తమ సమస్యలపై భువనేశ్వరికి వినతి పత్రాలు అందించారు. భువనేశ్వరి కుప్పం నియోజక వర్గంలో 4రోజుల పర్యటనలో వచ్చిన వినతుల తో కలిపి రమారమి 977 వినతులు వచ్చాయి. వీటిని శాఖల వారీగా విభజించి, ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖ అధికారులకు పంపించి సత్వరం పరిష్కరించాలని భువనేశ్వరి కోరనున్నారు. 877 వినతుల్లో అత్యధిక భాగం భూ సమస్యలు, జగన్ పాలనలో రద్దు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించినవే ఎక్కువగా ఉండడం గమనార్హం.

భువనేశ్వరి పర్యటించిన ప్రతి గ్రామంలోనూ వైసీపీ పాలనలో చోటు చేసుకున్న భూ సమస్యలు, సంక్షేమ పథకాలు నిలిపేసిన వేధింపులు వినతుల రూపంలో అందాయి. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని భువనేశ్వరి అర్జీదారులకు భరోసా కల్పించారు.

## కుప్పం గంగమ్మతల్లిని దర్శించుకున్న భువనేశ్వరి

కుప్పం(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం కుప్పం పట్టణంలోని గంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లి అమ్మ వారిని దర్శించుకున్నారు. భువనేశ్వరికి ఆలయం వద్ద అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గంగమ్మ తల్లి దర్శనం అనంతరం భువనేశ్వరికి అర్చకులు హారతి, తీర్థ, ప్రసాదాలు అందించారు. అమ్మవారి శేష వస్త్రాన్ని భువనమ్మకు బహూకరించా రు. భువనమ్మ రాకతో గంగమ్మ దేవాలయం వద్ద జాతర వాతావరణం నెలకొంది.







చైతన్యరథం

## ఎన్టీఆర్ హయాంలోనే

# మహిళా సాధికారతకు అడుగులు

- మరింత మెరుగ్గా కొనసాగిస్తున్న చంద్రబాబు
- మహిళా పురోభివృద్ధికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు
- మహిళల కోసం మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తాం
- కుప్పం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో భువనేశ్వరి వ్యాఖ్యలు



కుప్పం(చైతన్యరథం): నేడు మహిళలు అన్ని రంగాల్లో, ముఖ్యంగా రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారంటే అందుకు కారణం దివంగత ఎన్టీఆరేనని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం భువనేశ్వరి ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి భువనేశ్వరి, ఎన్టీఆర్ ట్రస్టు సీఈఓ రాజేంద్ర కుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, తదితరులు నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ సమాజంలో సగం ఉన్న మహిళలకు అవకాశాలు ఎందుకు ఇవ్వకూడదు, వారిని ఎందుకు ముందుకు తీసుకెళ్లకూడదు అని ఎన్టీఆర్ ఆలోచించి ఆస్తిలో వారికిసమాన హక్కు కల్పించారన్నారు. తిరుపతిలో మహిళలకు ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేశారు. రాజకీయాల్లో మహిళలకు అవకాశాలు కల్పించారు. తరువాత చంద్రబాబు...మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలని, అభివృద్ధి చెందాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని ఆలోచించి మహిళ కోసం అనేక పథకాలను తెచ్చారు. మా ఇంట్లో నా తండ్రి ఎన్టీఆర్ మాత్రమే కాదు ఇప్పుడు చంద్రబాబు కూడా మహిళల గురించి ఆలోచించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఎన్టీఆర్ 9శాతం మహిళలకు రిజర్వేషన్ ఇస్తే, చంద్రబాబు.. మహిళలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 33శాతానికి పెంచారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డ్వాక్రా సంఘాలు ప్రారంభించారు. మహిళలకు కట్టెల పొయ్యిలపై వంట కష్టాలు తప్పించేందుకు దీపం పథకం ద్వారా గ్యాస్ పొయ్యిలు ఉచితంగా అందించారు. ఈ ప్రభుత్వంలో మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు ఉచితంగా ఇవ్వబోతున్నారు. దళిత మహిళ ప్రతిభా భారతిని దేశ చరిత్రలో మొదటిసారి అసెంబ్లీ స్పీకర్‌గా చేశారు. పేదల కోసం లక్షలాది ఇళ్లను కట్టించి, వాటిని మహిళల పేరుమీద ఇచ్చారు. చేతి పనులు చేసే మహిళల గురించి ఆలోచించి వారికి అవసరమైన పథకాలను తెచ్చారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. 20ఏళ్లుగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా విద్య, బ్లడ్ బ్యాంకుల, హెల్త్ క్యాంపులను నిర్వహిస్తున్నాం. విశాఖ, హైదరాబాద్, తిరుపతిలో బ్లడ్ బ్యాంకులు నడుపుతున్నాం. 24గంటలు ఈ బ్లడ్ బ్యాంకులు తెరిచే ఉంటాయి. రాజమండ్రిలో ఈనెలలోనే బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నాం. గండిపేటలో ఎన్టీఆర్ స్కూల్, జూనియర్ కాలేజీ, మహిళల డిగ్రీ కాలేజీ నడుపుతున్నాం. దీని ద్వారా వచ్చిన ఆదాయంతో చల్లపల్లిలో పేద పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం. చల్లపల్లి స్కూలులో 6,500మంది విద్యార్థులు చదువుకుని బయటకు వెళ్లారు. మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. హెరిటేజ్ సంస్థ బాధ్యతలను చంద్రబాబు నాకు అప్పజెప్పే సమయానికి నాకు ఏమీ తెలియదు. కానీ అధైర్యపడకుండా పని నేర్చుకుని నేను ముందుకు వెళుతున్నాను. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారు..ఈ నమ్మకాన్ని మహిళలు ఎప్పుడూ కోల్పోకూడదు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఇతర ఉపాధి కార్యక్రమాలు గురించి ఆలోచిస్తున్నాము. కుప్పంలో వినూత్నంగా మహిళలకు ఇంకేమి చేయగలుగుతామో ఆలోచించి మరిన్ని కార్యక్రమాలు చేస్తాం. నిరుద్యోగ యువతకు ఏం చేస్తే వారికి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు దొరుకుతాయో ఆలోచించి ముందుకు వెళతాం. ఎన్టీఆర్ ట్రస్టుకు అనేక మంది దాతలు ఉన్నారు...వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు. ఎన్టీఆర్ ట్రస్టును ముందుకు తీసుకెళు తున్న ట్రస్టు టీమ్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఏ కష్టం ఉందని కబురుపెట్టినా ఎన్టీఆర్ ట్రస్టు వలంటీర్లు ఎక్కడికైనా వచ్చేస్తున్నారు... వారికి నా కృతజ్ఞతలు. మీడియా మిత్రులకు నా ప్రత్యేక ధన్య వాదాలు... ట్రస్టు చేసే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి బలంగా తీసుకెళుతున్నారు. చివరగా కుప్పం ప్రజలందరికీ నా నమస్కారాలు అంటూ భువనేశ్వరి ప్రసంగం ముగించారు.

### ప్రజాసేవలో ఎన్టీఆర్ ట్రస్ట్: సీఈఓ రాజేంద్రకుమార్

ఎన్టీఆర్ ట్రస్టు సీఈఓ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ స్త్రీ శక్తి, మహిళ సాధికారత కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు నమస్కారాలు తెలియజేశారు. ఎన్నికలకు ముందు కుప్పం మహిళలకు సాధికారత కల్పించటంపై దృష్టి పెడతానని భువనమ్మ హామీ ఇచ్చారు. ఈ మేరకు నన్ను ముందుగానే ఇక్కడికి పంపి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోమన్నారు. 1997లో ఎన్టీఆర్ ట్రస్టును చంద్రబాబు స్థాపించారు. విద్య, ఆరోగ్యం, సాధికారత, విపత్తు నిర్వహణ సాయం, కోవిడ్ కష్ట సమయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నాం. రెండు తెలుగు రాష్ట్రాల్లో భువనమ్మ ఆధ్వర్యంలో 13,124 వైద్య శిబిరాలు ద్వారా2,51,672 మంది పేదలకు వైద్యం అందించాం. ఏజెన్సీ ఏరియాల్లో గిరిజనుల సంక్షేమం కోసం ట్రస్టు ద్వారా సంజీవని ఆరోగ్య కేంద్రాలతో పాటు ఆరోగ్య రథాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో భాగంగానే చిత్తూరు జిల్లా కుప్పం, గుంటూరు జిల్లా మంగళగిరి, సత్యసాయి జిల్లా హిందూపురంలో ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రథాలు ప్రారంభించాం. సంజీవని క్లినిక్ ద్వారా నేటికి 1,00,499 కుటుంబాలు లబ్ధి పొందాయి. అదేవిధంగా ఆరోగ్య రథం ద్వారా 49,615 కుటుంబాలు లబ్ధి పొందాయి. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా హైదరాబాద్, తిరుపతి, విశాఖలో రక్తనిధి కేంద్రాలు నిర్వహిస్తున్నాం. వీటి ద్వారా నేటికి 8,11,000మంది ప్రాణాలను కాపాడగలిగాం. త్వరలోనే రాజమండ్రిలో కూడా రక్తనిధి కేంద్రాన్ని ప్రారంభించబోతున్నాం. తలసేమియా అనే వ్యాధితో కొంత మంది పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. వీరికి ప్రతి నెల రక్తం మార్చాలి. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న 180 మందికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా రక్తాన్ని అందిస్తున్నాం. ఉచితంగా వారికి వైద్య సేవలు అందిస్తున్నాం. పేద పిల్లలు, అనాథలకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలని చల్లపల్లి, హైదరాబాద్ లో స్కూళ్లు నడుపుతున్నాం. కృష్ణాజిల్లా,చల్లపల్లి మండలం, పాగోలులో 400మంది అనాథ పిల్లలు చదువుతున్నారు. వీరికి ఉచిత విద్య అందిస్తున్నాం. ఈ స్కూల్లో చదువుకున్న విద్యార్థులకు స్టేట్ 3వ ర్యాంకు వచ్చింది. చల్లపల్లి స్కూల్ లో 19, 308 మందికి ఇప్పటి వరకు ఉచిత విద్య అందించాం, ఇతర కళాశాలలో 1, 672మందికి ఉచిత విద్యను అందించాం. 4,255 మంది పేద ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ద్వారా రూ.3.44కోట్లు అందించాం. 2016 నుండి ఇప్పటి వరకు 275మంది బాలికలకు రూ.2,16,60,000 స్కాలర్ షిప్ ల రూపంలో అందించాం. 7,345 మంది యువతీ, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి 2,500పైగా ఉద్యోగాలు కల్పించాం. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రూ.4కోట్లు ఆర్థిక సహాయం అందించాం. స్వయం ఉపాధి ద్వారా మహిళలు స్వయంగా ఎదిగేందుకు భువనమ్మ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు కుప్పంలో 65మంది ఉచితంగా శిక్షణ తీసుకున్నారు. ఎన్టీఆర్ ట్రస్టులో శిక్షణ తీసుకున్న మహిళలను ఓ కోపరేటివ్ సొసైటీ లా ఏర్పాటు చేసి, కంపెనీలతో మాట్లాడి, వర్కు ఆర్డర్లు తెచ్చి, జీవన ప్రమాణాలు పెంచాలని చూస్తున్నారు. కుప్పంలో నీటి సదుపాయం కోసం ఎన్టీఆర్ సుజల నీటి ప్లాంటులు ఏర్పాటు చేశాం...మరిన్ని రానున్న కాలంలో ఏర్పాటు చేస్తాం. రెండు తెలుగు రాష్ట్రాల్లో 3 క్లస్టర్ పాయింట్లు, 41 స్వతంత్ర ప్లాంట్లను నెలకొల్పాం. ఎన్టీఆర్ సుజల ప్లాంట్ల ద్వారా 5లక్షల మందికి సురక్షిత మంచినీరు అందుతోంది. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఏపీ, తెలంగాణలో ఇప్పటి వరకు 20లక్షల మందిని ఆదుకున్నాం. 2013లో ఉత్తరాఖండ్ వరదల సమయంలో 510మందికి, పైలాన్ తుఫాను వచ్చినప్పుడు ఏపీలో 17వేల మందికి సాయం అందించడంతో పాటు పునరావాసం కల్పించింది ఎన్టీఆర్ ట్రస్టు. 2014లో హుద్ హుద్ తుఫాను సమయంలో 50వేల మందికి పైగా బాధితులకు మందులు, మజ్జిగ, పాలు, తాగునీరు అందించాం. 2016 సెప్టెంబర్ లో హైదరాబాద్ లో వరదలు వస్తే 10 బస్తీల్లోని 5వేల మందికి సాయం అందించాం. మహబూబ్ నగర్, కర్నూలులో వరదలు సంభవించినప్పుడు 54 వైద్య బృందాలను పంపించి వైద్య శిబిరాలను నిర్వహించి, రూ.15కోట్ల విలువైన బియ్యం, మందులు, వస్త్రాలు, స్కూలు బ్యాగులు, దుప్పట్లను వరద బాధితులకు అందించాం. కేరళ వరద బాధితుల పిల్లలకు రూ.20లక్షల విలువైన నోట్ పుస్తకాలు, మందులు అందించాం. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున 48కుటుంబాలకు రూ.48 లక్షలు అందించాం. కోవిడ్, ఇతర విపత్తుల సమయం లో కష్టాల్లో ఉన్న 20వేల కుటుంబాలకు ఆహారం, కూరగాయలు, మందుబిళ్లలు, ఆక్సిజన్ ప్లాంట్లు వగైరా ఇచ్చాం. కుప్పంలో కరోనా సమయంలో రాష్ట్రంలో కుప్పం, టెక్కలిలో రూ.1.50కోట్ల వ్యయంతో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కింది... రాష్ట్రంలో ఎక్కడా ఇలా చేయలేదు. రూ.2లక్షల మాస్కులను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశాం. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీసేవారు. రాష్ట్ర ప్రజలకు టెలీ కాన్ఫరెన్స్ పెట్టి, కరోనా పేషెంట్లతో డాక్టర్లు మాట్లాడి, మంచి వైద్య సేవలు అందించేలా అనేక చర్యలు తీసుకున్నారు. ఇంటి వద్దకే పేషెంట్లకు మందులు సరఫరా చేశాం. న్యూట్రీఫుల్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించాం..దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రయత్నం చేస్తున్నాం. న్యూట్రీఫుల్ యాప్ ద్వారా కుప్పంలో కూడా ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు పొందుతున్నారు. రానున్న కాలంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నారా భువనేశ్వరి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని సీఈఓ రాజేంద్రకుమార్ చెప్పారు.

### మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు: ఎమ్మెల్సీ శ్రీకాంత్

కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే భువనమ్మ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఇందులో భాగంగానే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు భువనమ్మ సిద్ధంగా ఉన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలను భువనమ్మ చేయబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎవరు కష్టాల్లో ఉన్నా నేనున్నాంటూ ఎన్టీఆర్ ట్రస్టు నుండి భువనమ్మ ఎంతో మందిని ఆదుకున్నారు. రానున్న కాలంలో కుప్పంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు భువనమ్మ అనేక చర్యలు తీసుకోబోతున్నారని చెప్పారు.

### లబ్ధిదారుల స్పందన

**నందిని, కుట్టు మిషన్ లబ్ధిదారు:** మా లాంటి వారికి ఇలాంటి శిక్షణ ఇచ్చి, మా కాళ్లపై మేము నిలబడేలా చేసిన భువనమ్మకు ధన్యవాదాలు. ఇది మా కుటుంబానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**భువనమ్మ:** అత్యవసర పరిస్థితుల్లో కుట్టు మిషన్‌ను కొంత మంది అమ్ముకుంటున్నారు అని నా దృష్టికి వచ్చింది. దయచేసి ఇకపై ఎవరూ ఇలా అమ్ముకోవద్దు.

**ఆదెమ్మ, గుడిపల్లి మండలం:** నేను కూరగాయలు అమ్ముకుంటూ జీవిస్తున్నాను. రోడ్డు పక్కన పరదాలు పరిచి కూరగాయలు అమ్ముకునేదాన్ని. నాకు తోపుడు బండి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఈ బండిపై పండ్లు, కూరగాయలు, పూలు అమ్ముకుంటాను.

**పద్మలత, కుప్పం, టిఫిన్ బండి లబ్ధిదారురాలు:** ప్రస్తుతం చిన్న పాకలో టిఫిన్ సెంటర్ నడుపుకుంటున్నాను. కానీ ఈ బండి ఇవ్వడం ద్వారా వ్యాపారం మంచిగా సాగే ప్రదేశంలో టిఫిన్ సెంటర్ నడుపుకుంటాను. మా కుటుంబానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### కుట్టు మిషన్లు అందుకున్నవారు:

శారద, మౌనిక, హైమావతి, కీర్తన, వెన్నెల, తనూజ, గౌరీదేవి, కావ్య, సత్య, కనకదుర్గ, రాజేశ్వరి, ఎం.శ్రావణి, ఎస్.పుష్ప, కె.వాణి, ఎస్.శిరీష, ఎం.పద్మావతి, టి.పార్వతి, పి.గాయత్రి, ఎస్.రాజేశ్వరి, ఎస్.కోమల, వి.జి.లక్ష్మి, ఎస్.నందిని, ఎం.సరస్వతి, శ్రీనివాసుల రాధాభాయ్, ఎస్.వి.మధు, రమ్య, బి.కె.నవత, వర్షిత.

### కూరగాయల బండ్లు అందుకున్నవారు:

సర్దార్, చంద్రమ్మ, జె.ఆర్.మురళి, జమీన్, ధనలక్ష్మి, విజయన్, లక్ష్మమ్మ, రాజేశ్వరి, నారాయణ, పి.కృష్ణమూర్తి, దేవి, డి.పావని, తదితరులు.

టిఫిన్ బండ్లు అందుకున్నవారు: శంషాద్, మోహనమ్మ, శ్యామకుమారి, కిరణ్, గణేష్, శ్రీనివాసులు, సప్తాష్, తదితరులు.

31 కుట్టు మిషన్లు, 11 టిఫిన్ బండ్లు, 15 తోపుడు బండ్లను లబ్ధిదారులకు నారా భువనేశ్వరి అందించారు.

# జగన్.. ధైర్యముంటే సభకు రా

- 36 మందిని హత్య చేశారంటున్నావు.. వాళ్ల పేర్లు చెప్పు
- తక్షణం చర్యలు తీసుకుంటా
- అసెంబ్లీలో సవాల్ విసిరిన సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): ఏపీలో ఎన్నికల అనంతరం 36 రాజకీయ హత్యలు జరిగాయంటూ జగన్ ఆరోపిస్తున్నాడే తప్ప, ఆ చనిపోయిన వాళ్ల పేర్లు ఎందుకు వెల్లడించలేకపోతున్నారని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. జగన్ అసెంబ్లీకి రాకుండా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీలో చంద్రబాబు మాట్లాడుతూ నీకు దమ్ము, ధైర్యం, సిగ్గు అనేవి ఉంటే.. ఆ 36 మంది పేర్లు బయట పెట్టు. నేను చర్యలు తీసుకుంటా. లేకపోతే.. అన్నీ కట్టిపెట్టి తాడేపల్లిలో ఉండు అని చంద్రబాబు మండిపడ్డారు. ఈ పెద్ద మనిషి.. గవర్నర్ దగ్గరకు వెళ్లాడట. రాష్ట్రంలో 36 మంది చచ్చిపోయారని చెప్పాడట. నేను చెబుతున్నా.. నీకు సిగ్గుంటే.. ముందు అసెంబ్లీకి రా! వచ్చి ఇక్కడ మాట్లాడు. నీ హయాంలో ఎంత మంది మా వాళ్లను పొట్టన పెట్టుకున్నావో నేను కూడా చెబుతా. ఇప్పటికే వారి పేర్లు, ఊర్లు.. అడ్రస్‌లు సహా నీకు ఇచ్చాం. మళ్లీ ఇస్తాం. ఆ కేసులన్నీ తిరగదోడుతున్నాం. ఏ ఒక్కరినీ వదిలి పెట్టను. ఇలా ఢిల్లీ వెళ్లి దొంగ ఏడుపులు, నంగి నంగి మాటలు చెప్పడం కాదు. దమ్ముంటే ధైర్యం ఉంటే.. అసెంబ్లీకి రా అని సవాల్ రువ్వారు.

**చంపినోడెవడు-చచ్చినోడెవడు!**

వినుకొండలో జరిగిన దారుణ హత్యపై సీఎం చంద్రబాబు స్పందించారు. అసలు చంపినోడెవడు? చచ్చినోడెవడు? అని ప్రశ్నించారు. ఇద్దరూ నిన్న మొన్నటి వరకు నీ పార్టీలోనే ఉన్నారా? లేరా? అని జగన్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. "రషీద్ ఇంటికి వెళ్లి దొంగ ఏడుపులు ఏడుస్తాడు.. అక్కడికి వెళ్లి మా పథకాల గురించి మాట్లాడతాడు. అసెంబ్లీకి వచ్చే దమ్ము లేదు కానీ.. నాటకాలు ఆడేందుకు మాత్రం ఉంది. రషీద్ అనేవాడిని చంపిన వాళ్లను అరెస్టు చేశామని చంద్రబాబు తెలిపారు.

**నీ ముసుగు తీస్తా..**

జగన్ నీ ముసుగు తీస్తా. నీ బండారం బట్టబయలు చేస్తా. నువ్వు నేరస్తుడివి. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశావ్. ప్రజాస్వామ్యం అంటే.. రాజకీయాల ముసుగులో వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కాదు. తప్పుడు ఆరోపణలు చేయడం కాదు. నీ ముసుగు తీస్తా. తప్పు చేస్తే మా పార్టీ వాళ్లను కూడా శిక్షిస్తానని చెప్పాను. నేరస్తులను నేరస్తులుగానే చూస్తా. జాగ్రత్త అని చంద్రబాబు హెచ్చరించారు.

# ఖర్జూరం సాగును ప్రోత్సహిస్తాం

- రాయితీతో బిందు సేద్యం అమలుచేస్తాం
- ఉపాధి హామీతో అనుసంధానించి ఆర్థికసాయం
- రాయలసీమ జిల్లాలకు పంట అనుకూలంగా ఉంది
- రైతులకు వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఖర్జూరం సాగుకు ప్రోత్సాహమిచ్చి అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం రాయలసీమకు చెందిన ఖర్జూరం సాగు రైతులు సచివాలయంలో మంత్రికి తమ సమస్యలు విన్నవించారు. సాను కూలంగా స్పందించిన మంత్రి ఖర్జూరం సాగు ప్రోత్సహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే 700 ఎకరాల మేర ఖర్జూరం పంట సాగు అవుతోందని, మొక్కల ఖర్చు భారం తగ్గించడంతో పాటు రాయితీపై బిందు సేద్యం అమలు చేయాలని రైతులు కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉపాధి హామీ పథకంలో ఖర్జూరం సాగు ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తక్షణమే తీసు కోవాలని, త్వరలో బిందు సేద్యం రాయితీలో అందిస్తామని తెలిపారు. మొక్కల నాణ్యత పరిశీలన అంశంలో ఉద్యాన శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని సూచించారు.

## జగన్‌కు ప్రతిపక్ష హెూదా రావాలంటే

# మరో పదేళ్లు పడుతుంది

- మంత్రి పయ్యావుల ఎద్దేవా



.అమరావతి(చైతన్యరథం): మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా రావాలంటే ఇంకో పదేళ్లు అయినా సమయం పడుతుందని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రజలు జగన్‌కు ఓట్లేసి 11సీట్లయినా ఇచ్చింది అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించేందుకని, అంతే కానీ సింగిల్ కెమెరాతో ప్రెస్‌మీట్‌లు పెట్టడానికి కాదని తేల్చిచెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో శుక్రవారం పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... అభిమానించినా, అవమానించినా ప్రజల్లో నిలదొక్కుకున్న వాళ్లే రాజకీయంగా మనగలరనే విషయం జగన్ గ్రహించాలన్నారు. జగన్ ఇలాగే వ్యవహరిస్తే ఇప్పుడున్న 11మంది కూడా ఒక్కరుగా మిగిలే అవకాశం ఉందన్నారు. శ్వేతపత్రంలో చూపిన రూ.9.75 లక్షల కోట్ల అప్పు కచ్చితంగా ఇంకా పెరుగుతుందని తెలిపారు. ఇండియా కూటమి ప్రతినిధులతో రహస్య చర్చల కోసం ఢిల్లీ వెళ్లానని జగన్ ధైర్యంగా చెప్పొచ్చు కదా అని నిలదీశారు. ప్రతిపక్ష పాత్ర నిర్వర్తించలేనని సభలో చేతులెత్తేసి.. కోర్టులో మాత్రం ప్రతిపక్ష హెూదా కావాలని అడుగుతారని కేశవ్ ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో అడగాల్సినవి ఢిల్లీ వెళ్లి అడుగుతానంటున్నారని ఎద్దేవా చేశారు. కనీసం 30 మంది ఎమ్మెల్సీలను మండలికైనా పంపితే వాస్తవాలు తెలుసుకునేవారని చెప్పారు. రాష్ట్రంలో ఈ నిమిషం వరకూ జగన్ ప్రభుత్వంలో పోస్టింగ్‌లో వచ్చిన ఎస్‌ఐలు, సీఐలు, డీఎస్పీలే కొనసాగుతున్న విషయం గ్రహించాలన్నారు. 36 హత్యలని చెబుతున్న జగన్.. దమ్ముంటే రాజకీయ హత్యలపై వివరాలు బయటపెట్టాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు.

**రాబందులా జగన్ ప్రవర్తన: జీవీ ఆంజనేయులు**

శవం కనిపిస్తే రాబందు కంటే హీనంగా మాజీ సీఎం జగన్ ప్రవర్తన ఉంటుందని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... జగన్‌కు దమ్ముంటే రాజకీయ హత్యలకు సంబంధించిన వివరాలను బయటపెట్టాలన్నారు. జగన్ ప్రతి విషయంలో అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇద్దరు రౌడీలు గొడవ పడితే ఢిల్లీ వెళ్లి గొడవ చేస్తావా అని ప్రశ్నించారు. జగన్ బాబాయ్ హత్య నిందితులు ఆయన భార్యతో ఫొటోలు దిగలేదా అని నిలదీశారు. జగన్‌తో ఫొటోలు దిగిన వారంతా వివిధ కేసుల్లో నిందితులేనని స్పష్టం చేశారు. ఈ లెక్కన జగన్ పై ఎన్ని కేసులు పెట్టాలని జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు.

# జగన్‌రెడ్డి ముందు గోబెల్స్ కూడా దిగదుడుపే

- ఫేక్ ప్రచారాన్ని నమ్మారు గనుకే 11 సీట్లు ఇచ్చారు
- లోకేష్ రెడ్‌బుక్ చూసి శిక్ష ఖాయమని విషప్రచారం
- జనం ఛీకొడుతున్నా నవ్వుతూ అబద్ధాలు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డిని మించిన గోబెల్స్ ప్రపం చంలోనే లేరని, నిజానికి గోబెల్స్ కూడా జగన్ ముందు దిగదిడుపేనని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. జగన్‌కు ధైర్యం ఉంటే రాజకీయ హత్యల వివరాలు చెప్పగలరా అని ప్రశ్నించారు. నారా లోకేష్ రెడ్ బుక్‌ను చూస్తుంటే జగన్ వెన్నులో వణుకు పుడుతోందని, తాను చేసిన పాపాలకు శిక్ష ఖాయమని తెలుసుకుని సానుభూతి కోసం కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల ప్రభుత్వ పాలనలోని ఘోరాలను ఏడు శ్వేతపత్రాల ద్వారా చంద్రబాబు బయట పెట్టడంతో మొహం ఎక్కడ పెట్టుకోవాలో తెలియక తనకు తెలిసిన విద్య అయిన అబద్ధాలనే మళ్లీ వల్లెవేశాడని దుయ్యబట్టారు. బాబాయి వివేకా హత్యకేసు, కోడి కత్తి కేసు,గులకరాయి కేసుల్లో జగన్‌రెడ్డి చేసిన ఫేక్ ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకు న్నారు కనుకే ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండాబుద్ధిచెప్పారని మండి పడ్డారు. తాను చెప్పే అబద్ధాలను జనం ఛీకొడుతున్నారనే సిగ్గు కూడా లేకుండా నవ్వుతూ అబద్ధాలు చెప్పడం జగన్ అలవాటు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఎంతో మంది భూములు ఆక్రమించి అనేకమందిని హింసించిన మాజీమంత్రి పెద్దిరెడ్డికి మంచివాడని సర్టిఫికెట్ ఇవ్వడం ఒక్క జగన్‌కు మాత్రమే చెల్లిందని హితవుపలికారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టండి

- పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయండి
- వైసీపీ ప్రభుత్వం పీఆర్ వ్యవస్థను భ్రష్టు పట్టించింది
- పీఆర్‌అండ్‌ఆర్‌డీ నూతన కమిషనర్‌కు వినతి



అమరావతి(చైతన్యరథం): గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పంచాయతీలో చేసిన పనుల కు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను జగన్‌రెడ్డి ప్రభుత్వం కక్ష పూరితంగా నిలిపి వేయ దంతో 50మంది ఆత్మహత్యలు చేసుకున్నారని రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి, మొవ్వ లక్ష్మి, సుభాషిణి, పోతుగంటి పేరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగన్ పాలనలో గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టాలని కోరుతూ శుక్రవా రం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఆనాడు అప్పులు చేసి పనులు చేసిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, చిన్నచిన్న కాంట్రాక్టర్లకు గత వైసీపీ ప్రభుత్వం కక్షతో బిల్లులు చెల్లించక పోవడంతో కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కోర్టు తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చినా పట్టించు కోలేదన్నారు.

విచారణ పేరుతో ఉపాధిహామీ చట్టానికి వ్యతిరేకంగా ఒకే పనికి మూడు పర్యాయాలు దర్యాప్తు వేసి చట్టానికి తూట్లు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పనులు చేశారని కక్షతో చట్టానికి వ్యతిరేకంగా నానా ఇబ్బందులు పెట్టారని తెలియజేశారు. ఇప్పటికే దాదాపు రూ.530 కోట్లు పెండింగ్‌లో ఉంచారని వివరించారు. ఉపాధి హామీ పనులు చేసిన గుత్తేదారులకు త్వరగా నిధులు విడు దల చేసి వారికీ న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పక న్యాయం చేస్తానని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.

# ప్రజా ప్రభుత్వంపై అభినందనల వెల్లువ





- సమస్యల పరిష్కారానికి నాయకుల చొరవపై హర్షం
- అర్జీలు స్వీకరించిన మంత్రి పయ్యావుల, పల్లా శ్రీనివాసరావు
- వినతులపై అధికారులకు అప్పటికప్పుడే ఆదేశాలు

మంగళగిరి(చైతన్యరథం): ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న కూటమి నేతలపై అభినందనల వెల్లువ కురుస్తోంది. వినతులపై సంబంధిత అధికారులకు ఫోన్లు చేస్తూ సమస్యలకు పరిష్కారం చూపుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్‌లు వినతులు స్వీకరించారు. పరిష్కరించదగిన వినతులపై సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి పరిష్క రించాలని ఆదేశించారు. నామినేటెడ్ పదవులు ఆశిస్తూ నేతలు ఇచ్చిన అర్జీలను రాష్ట్ర అధ్య క్షులు పల్లా శ్రీనివాసరావు స్వీకరించారు. ప్రజా సమస్యలపై వచ్చిన వినతులను పయ్యావుల కేశవ్ స్వీకరించారు. గత పాలనలో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులు, పనులు చేసి బిల్లుల రాక ఇబ్బందులు పడుతున్న వారు, చదువు కోసం, విదేశీ విద్య సాయం కోసం, ఆరోగ్యం కోసం ఆర్థిక సాయం చేయాలంటూ వచ్చారు. 1998 డీఎస్సీ అభ్యర్థులు, కళ్యాణ మిత్రలు,డ్వాక్రా గ్రూపు మహిళలు, భూ కబ్జాల బాధితులు తరలివచ్చారు.

### వివిధ జిల్లాల నుంచి అర్జీదారుల వినతులు

- 2014 నుంచి 19 వరకు టీడీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా సహకారం అందిందని, తర్వాత ప్రభుత్వం మారడంతో తీవ్రంగా నష్టపోయారని ఏపీఐఐసీ అందించే 22.5 శాతం సబ్సిడీ ఎస్సీ,ఎస్టీలకు అందాల్సి ఉండగా గత ప్రభుత్వం షరతులతో అది 1.5 శాతం కూడా మించడం లేదని దళిత ఇండస్ట్రియల్ అసోసియేషన్ అనంతపూర్ జిల్లా అధ్యక్షుడు మీసుగా గోపాల్ వాపోయారు.
- తిరుపతికి చెందిన నరసింహా యాదవ్, విజయవాడ పాయకాపురానికి చెందిన తాతినేని రవి కుమారుడు నాగసాయికు, విజయవాడకు చెందిన మరోక వ్యక్తి రాంబాబు, బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న యలమంచిలి నియోజకవర్గం కొత్తపట్నం గ్రామానికి చెందిన చెల్లూరి సత్యయ్యతో పాటు పలువురు బాధితులు తమ ఆరోగ్య సమస్యల దృష్ట్యా సీఎంఆర్ఎఫ్‌ను అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
- 2018 ఏప్రిల్ 20న టీడీపీ ప్రభుత్వంలో నియమించిన కళ్యాణ మిత్రలను 2019లో అధికారం చేపట్టిన వైసీపీ కక్షగట్టి తొలగించిందని.. తమకు మళ్లీ అవకాశం కల్పించాలని దాదాపు 50 మందికి పైగా కళ్యాణమిత్రలు విన్నవించారు.
- 2021లో ఏపీ హైకోర్టులో ఉండే ఎక్స్ హోంగార్డులను వెంటనే తిరిగిని విధుల్లోకి తీసుకోవాలని జడ్జిమెంట్ ఆర్డర్ ఇచ్చినా ఇప్పటికీ తమకు న్యాయం జరగలేదని... గత ప్రభుత్వం తమను పట్టించుకోలేదని... తమను మళ్లీ హోంగార్డులుగా తీసుకుని న్యాయం చేయాలని వారు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.
- విశాఖకు చెందిన ఓ ఫంక్షన్ హాలులో డ్వాక్రా బజార్ ఏర్పాటుకు లక్షల రూపాయల డబ్బులు కట్టగా డ్వాక్రా బజార్ ఏర్పాటు ఆగిపోవడంతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని.. దయ ఉంచి డ్వాక్రా బజార్ ఏర్పాటు చేసుకునేలా న్యాయం చేయాలని స్టేట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ కె.దేవకీదేవి విజ్ఞప్తి చేశారు.
- ఏలూరు, శ్రీకాకుళంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దఎత్తున భూ సమస్యలపై అర్జీలు అందాయి... వాటి పరిష్కారాని కృషి చేస్తామని మంత్రి, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అర్జీదారులకు హామీ ఇచ్చారు. వెంటనే సంబంధిత ఎమ్మెల్యేలు, అధికారులకు ఫోన్లు చేసి గ్రీవెన్స్‌కు వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని అర్జీలను ఆయా శాఖలకు పంపించారు.
- టీడీపీ హయాంలో జరిగిన నరేగా పనుల బిల్లులు నేటికీ రాలేదని గత ప్రభుత్వం కక్షపూరితంగా బిల్లులను ఆపేసిందని వెంటనే చెల్లించాలని మరికొందరు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 40 కోట్ల వరకు విడుదల చేసినట్లు, మిగిలిన డబ్బులను కూడా త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.
- గత పదేళ్లుగా వ్యవసాయశాఖలో చాలీచాలని జీతాలతో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారిని శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని పలువురు ఉద్యోగులు విన్నవించారు.



# ఫోరెన్సిక్ నివేదిక రాగానే ఫైళ్ల దహనంపై చర్యలు

- మదనపల్లి ఘటనను రీ క్రియేట్ చేయిస్తాం
- రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా వెల్లడి
- సబ్‌కలెక్టర్ కార్యాలయంలో భూబాధితుల నుంచి ఫిర్యాదులు
- పెద్దిరెడ్డి కుటుంబ, వైసీపీ బాధితులతో మదనపల్లి కిటకిట
- అర్జీలపై పూర్తిస్థాయిలో విచారణకు సిద్ధమవుతున్న అధికారులు

మదనపల్లి: పెద్దిరెడ్డి కుటుంబం, వైసీపీ ఎమ్మె ల్యేల భూ బాధితులతో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం శుక్రవారం కిటకిటలాడింది. రెవె న్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, అధి కారులు వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి సిసోడియా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భూ అక్రమాలపై అర్జీలు స్వీకరిస్తామంటే వేలమంది ఫిర్యాదు చేసేందుకు రావడం ఆశ్చర్యం కలిగిం చిందన్నారు. అర్జీలపై విచారణ చేసి భూ కబ్జాదా రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వ బాధితుల నుంచి భారీగా అర్జీలు వచ్చాయంటే వ్యవస్థలో లోపాలు ఉన్నట్లు తెలుస్తుందని, రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను సరిచేస్తామని వివరించారు. దహనమైన దస్త్రాలకు సంబంధించి ఘటనను రీ క్రియేట్ చేస్తామని వెల్లడించారు. శాశ్వత దస్త్రాలు దహనం కానందుకు సంతోషం గా ఉందన్నారు. అర్జీలపై సమగ్రమైన విచారణ చేయాలని భావిస్తున్నామని వెల్లడించారు. దస్త్రాల దహనం ఘటనపై ఫోరెన్సిక్ నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు.



### పోటెత్తిన బాధితులు

పలు నియోజకవర్గాల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబ భూ దందాను వివరిస్తూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తుండటంతో వాస్తవాలు బయట పడుతున్నాయి. 5 ఏళ్లలో జరిగిన భూ అక్రమణ లపై నేరుగా వచ్చి ఫిర్యాదులు చేస్తే విచారణ జరుపుతామని అధికారులు చెప్పడంతో బాధితు లు పోటెత్తారు. వివిధ ప్రాంతాలు, గ్రామాల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చారు. ఒక్క మదనపల్లి రెవెన్యూ సబ్ డివిజన్‌లోనే ఈ స్థాయి బాధితులు ఉండటంపై ప్రభుత్వ వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పుంగనూరు, మదనపల్లి, పీలేరు, తంబాలపల్లి నియోజకవర్గాల నుంచి బాధిత ప్రజ లు తమ గోడు చెప్పుకునేందుకు వచ్చారు. మదన పల్లి ఘటన, తరువాత పరిణామాలను అధికారు లు ఎప్పటికప్పుడు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళుతున్నారు. ఇప్పటికే మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్ ఫైళ్ల దహనంపై ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ఫైళ్ల దహనం వెనుక పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,అతని మనుషుల హస్తం ఉందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి మద్యం దందాపై ఈడీతోనూ విచారణ

- త్వరలోనే కుంభకోణంలోని ప్రతి కోణాన్నీ బయటపెడతాం
- నాసిరకం బ్రాండ్లతో వేలాది మంది ప్రాణాలు తీశాడు
- అబ్కారీ శాఖలోనూ ఆయన అక్రమాలు నిగ్గు తేలుస్తాం
- నిషేధం పేరుతో ఓట్లేయించుకుని పచ్చి మద్యంతో దోచాడు
- తుగ్లక్ నిర్ణయంతో తెలంగాణ మద్యం ఆదాయం పెరిగింది
- డిస్టిలరీలన్నీ గుప్పెట్లో పెట్టుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటం
- నగదు లావాదేవీలతో వేల కోట్లు జగన్ సొంత ఖజానాకు చేరింది
- ఐదేళ్లలో దాదాపు రూ.19 వేల కోట్ల లూటీ చేసినట్లు గుర్తించాం
- అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన రాష్ట్రంలోని మద్యం కుంభకోణంలోని ప్రతి కోణాన్నీ బయటపెడతామని గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ గత ఐదేళ్ల పాలనలో మద్యం డిస్టిలరీల కేటాయింపు నుంచి అమ్మకాల వరకు అనేక చోట్ల అక్రమాలు చోటు చేసుకున్నాయని వివరించారు. మద్యం అమ్మకాల్లో జరిగిన అక్రమాలపై ఇప్పటికే శ్వేతపత్రం ద్వారా బయటపెట్టామని తెలిపారు. మద్యం ప్రియుల బలహీనతను ఆసరాగా చేసుకుని కల్తీ మద్యాన్ని వారి నెత్తిన రుద్దారని, అప్పటివరకు అందుబాటులో ఉన్న బ్రాండ్లను తొలగించి పిచ్చి బ్రాండ్లు తేవడంతో వాటిని తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని, కిడ్నీ, లివర్ సమస్యలతో వేలాది మంది ఆస్పత్రుల్లో చేరారని మండిపడ్డారు.

## బీర్ల అమ్మకాలు తగ్గించి గంజాయి అమ్మకాలు పెంచారు

మరోవైపు బీర్ల అమ్మకాలను సైతం దెబ్బతీశారు. యునైటెడ్ బెవరేజెస్, హరిక్లోస్ బేవరీస్, ఎస్ఆర్‌జే బేవరేజెస్ లాంటి సంస్థలను పూర్తిగా మూయించేశారు. బీరు ధరలను పెంచి అమ్మకాలను తగ్గించారు. అదే సమయంలో గంజాయిని రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చి యువత జీవితాలను ఛిద్రం చేశారు. ప్రతి కిళ్లీ కొట్టులో కూడా గంజాయి సరఫరా చేసి యువత జీవితాలను నాశనం చేసి వారి కుటుంబాలను రోడ్డున పడేసి నేరాల పెరుగుదలకు కారణమయ్యారు.

## కల్తీ సారాతో ప్రజల ప్రాణాలు తీశారు

గత ప్రభుత్వ హయాంలో ఉండే డిస్టిలరీలన్నింటినీ కబ్జా చేసి కల్తీ బ్రాండ్లు తీసుకొచ్చా రు. వారు చెప్పిన బ్రాండ్లను మాత్రమే ప్రభుత్వ దుకాణాల్లో అమ్మేలా ఆదేశాలిచ్చారు. ప్రతి పక్ష నేతగా మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తానని చెప్పిన జగన్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చాక తన జేబులు నింపుకోవడం కోసం దశల వారీ నిషేధం అంటూ తానే మద్యం అమ్మకాలు చేపట్టారు. రేట్లు పెంచితే మద్యం తాగడం మానేస్తారని చెప్పి కొత్త డ్రామాకు తెరలేపారు. ధరలు పెరగడంతో ప్రజలు ప్రత్యామ్నాయంగా నాటుసారా, గంజాయి వైపు వెళ్లి ప్రాణాలు కోల్పోయారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా తాగి 20 మంది ప్రాణాలొదిలారు. ఈ మర ణాలకు కారణం జగన్ రెడ్డే. ఈ ఘటనలపై విచారణ జరిపిస్తాం. వ్యవస్థలను నాశనం చేసేలా తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని కూడా సమీక్షిస్తాం. కిల్లీ కొట్టులో కూడా డిజిటల్ పేమెం ట్స్ ఉంటాయి. కానీ వేల కోట్ల వ్యాపారం జరిగే మద్యంలో మాత్రం డిజిటల్ పేమెంట్స్ లేకుండా దాదాపు రూ.90 వేల కోట్ల లావాదేవీలు జరిగాయి. జగన్‌రెడ్డి తన జేబులు నింపుకోవడం కోసం వేల మంది ప్రాణాలు తీశాడని ధ్వజమెత్తారు.

## జగన్‌రెడ్డి మద్యం దందాపై సమగ్ర విచారణ చేయిస్తాం

జగన్‌రెడ్డి పాలనలో జరిన మద్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేయించబోతున్నాం. సీబీ సీఐడీ ద్వారా ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తాం. అవసరమైతే ఈడీ విచారణకు కూడా ఆదేశిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఏపీలో అమలు చేసిన పిచ్చి మద్యం బ్రాండ్ల కారణంగా తెలంగాణ ఆదాయం గత ఐదేళ్లలో రూ.42 వేల కోట్లు ఏపీ కంటే ఎక్కువ ఉంది.

కారణం ఇక్కడ కల్తీ బ్రాండ్లు ఉండగా అక్కడ మెరుగైన బ్రాండ్లు అందుబాటులో ఉన్నా యి. ఐదేళ్లలో దాదాపు రూ.19 వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించాం. త్వరలోనే సమగ్ర విచారణ తో మొత్తం అక్రమాలను బయటపెడతామని ముఖ్య మంత్రి ప్రకటించారు. మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి చూపిస్తామని ప్రకటించారు.

---

# సాక్షి సిబ్బందికి ప్రభుత్వ డబ్బుతోనే జీతాలు



- తండ్రి అండగా క్విడ్ ప్రోకోతో మాఫియా సామ్రాజ్యం
- నీలి మీడియా ప్రకటనలకు రూ.859 కోట్లు దోచిపెట్టారు
- అందులో ఒక్క సొంత పత్రికకు రూ.300 కోట్లు ఇచ్చారు
- వాసుదేవరెడ్డి ముసుగులో రూ.120 కోట్లు నొక్కారు
- అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో నక్కా ఆనందబాబు
- ఐదేళ్ల దోపిడీపై సభా సంఘంతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి

అమరావతి(చైతన్యరథం): నీలి మీడియాకు అడ్డగోలుగా ప్రజాధనాన్ని జగన్‌రెడ్డి ఐదేళ్లలో దుర్వినియోగం చేశారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. ప్రజాస్వామ్యంలో మీడియా అనేది ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పుకుంటాం. అటువంటిది మన రాష్ట్రంలో జనం కోసం మీడియా కాదు జగన్ కోసం మీడియా అనేలా వ్యవహరించారు. తండ్రి అధికారం అడ్డుపెట్టుకుని క్విడ్ ప్రోకో ద్వారా వేల కోట్లు సంపాదించిన జగన్‌రెడ్డి, రూపాయి పెట్టుబడి లేకుండా రూ.1250 కోట్లతో మీడియా సామ్రాజ్యం ఏర్పాటు చేసుకున్నాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే క్విడ్ ప్రోకోను కొనసాగిస్తూ అదే సాక్షిని అడ్డాగా మార్చుకుని బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకున్నాడు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రకటన ఇచ్చే సందర్భంలో గత ప్రభుత్వాలను విమర్శిస్తూ ప్రకటనలు ఇచ్చేవారు. ప్రభుత్వం వారు ఇచ్చిన వివరాలు ప్రకారం గత ఐదేళ్లలో వార్తా పత్రికలకు ఇచ్చిన ప్రకటనల ఖర్చు రూ.859 కోట్ల పైనే ఉంది. అందులో సాక్షి మీడియాకు రూ.300 కోట్ల పైనే ఖర్చు పెట్టారు. సర్క్యులేషన్ లేని ఇంగ్లీష్ పేపర్లకు ప్రకటనలు ఇచ్చి ఆ పేపర్లతో అనుకూలంగా సర్వేలు ఇప్పించుకున్నారు. ఇది కూడా క్విడ్ ప్రోకోనే. ఇదే కాకుండా డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాదాపుగా రూ.120 కోట్లు ఆ కార్పొరేషన్ కి అప్పజెప్పారు. ఐ డ్రీమ్ అనే యూట్యూబ్ చానల్‌లో పనిచేసే వాసుదేవరెడ్డిని డిజిటల్ కార్పొరేషన్ ఎండీగా కూర్చోబెట్టి వాళ్లకు దోచిపెట్టి సాక్షి మీడియాలో పనిచేసే సిబ్బందికి కూడా ప్రభుత్వ సొమ్మును జీతాలుగా చెల్లించారు. ఇవన్నీ పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి. దీని మీద సభా సంఘాన్ని నియమించి విచారణ జరిపి ఈ ఐదేళ్లలో జరిగిన దుర్వినియోగాన్ని వెలికి తీయాల్సిందిగా కోరారు.

---

### కాంటూరు ఎత్తు తగ్గించి

# పోలవరం నిధుల దోపిడీకి కుట్ర

- కేంద్రానికి ప్రతిపాదనలతో జగన్‌రెడ్డి లేఖ కూడా రాశాడు
- అక్కడి నుంచి డబ్బు తెచ్చుకుని మళ్లించుకునేందుకు డ్రామా
- ప్రాజెక్టును ముందుకు సాగకుండా విధ్వంసం చేశాడు
- మండలిలో సభ్యుల ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి(చైతన్యరథం): జగన్ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకుండా కేంద్రం నుంచి వచ్చే నిధులను మళ్లించుకునేందుకే కాంటూరు ఎత్తు తగ్గిస్తూ కేంద్రానికి లేఖ రాశారని రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన శుక్ర వారం శాసనమండలి సమావేశంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తూ గత వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వాస్తవమేనా అని సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమి చ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్ ప్రకారం నీటిని నిల్వ చేయ గలిగే కాంటూరు ఎత్తు 45.72 ఉండాల్సి ఉండగా గత వైసీపీ ప్రభుత్వం 41.15కు తగ్గించే ప్రతిపాదనలు చేసిందని, దీనివల్ల ప్రాజెక్టుకు చేటు తేవడమే కాకుండా బ్యారేజీగా మారే ప్రమాదం ఏర్పడేదన్నారు. దీని ఎత్తుకు సంబంధించి 45.72 ఉంటే 194 టీఎంసీలను నిల్వ చేసుకునే అవకాశం కలుగుతుందని, దీనివల్ల 320 టీఎంసీల గోదావరి జలాలు వాడుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. అదే 41.15కు ఎత్తు తగ్గిస్తే 109 టీఎంసీ లు మాత్రమే నిల్వ ఉంటుందని, దీనివల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని వివరించారు. ఎత్తు తగ్గించడం వల్ల నిర్మాణ అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు తగ్గి కేంద్రం నుంచి రూ.10 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల నిధులను తెచ్చు కుని మళ్లించుకోవాలన్నదే జగన్ ఆలోచన అని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిగెత్తించగా 72 శాతం పూర్తయిందని, మళ్లీ అధికారంలో వచ్చి ఉంటే 2021 నాటికి పూర్తయ్యేదన్నారు. దురదృష్ట వశాత్తు జగన్ అధికారంలోకి రావడంతో మిగిలిన పనులు ముందుకు వెళ్లకపోగా జరిగిన పనులు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిగా జగన్ విధ్వంసం చేశారని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎంత ముఖ్యమో నిర్వాసితుల బాధ్యత అంతేనన్న దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు.

---

# ముగిసిన అసెంబ్లీ సమావేశాలు

- 27.22 గంటల పాటు సభా నిర్వహణ
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి

అమరావతి(చైతన్యరథం): 16వ శాసనసభ మొదటి సమావేశాలు శు క్రవారంతో ముగిశాయి. మొదటి విడత సమావేశాలు జూన్ 21, 22 తేదీలు, రెండో విడత సమావేశాలు ఈ నెల 22 నుంచి 26 వరకు మొత్తం 7 రోజులు నిర్వహించినట్లు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. శాసనసభ సమావేశాలు ముగిసిన వెంటనే సభా నిర్వహణకు సంబంధించి గణాంకాలను విడుదల చేశారు. మొత్తమ్మీద సభ 27 గంటల 22 నిమిషాలు నడిచిందని తెలిపారు. మౌఖికంగా సమాధానం చెప్పిన స్టార్ ప్రశ్నలు 36, సభలో సమాధానం ఇవ్వబడిన స్వల్ప వ్యవధి ప్రశ్నలు 1, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు 3, ప్రవేశపెట్టిన బిల్లుల సంఖ్య 2, ఆమోదం పొందిన బిల్లుల సంఖ్య 2, ప్రసంగాలు 68 మంది, 344వ నియమం కింద చర్చ ఒక ప్రశ్న నడిచిందని స్పీకరు వెల్లడించారు. సభలో రాజకీయ పక్షాల బలాబలాలు టిడిపి 135 మంది, జనసేన 21, వైసిపి 11, బిజెపి 8 మంది మొత్తం 175 మంది సభ్యులు అని అయ్యన్నపాత్రుడు తెలిపారు.






# ఉపాధికి భువనమ్మ ఊతం..

## కుట్టు మిషన్లు, తోపుడుబళ్ల పంపిణీ















# నగరంలో సమస్యలకు త్వరలో స్వస్తి

● పలు అభివృద్ధి కార్యక్రమాలకు గళ్ళా మాధవి శ్రీకారం



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 39వ డివిజన్‌లోని గుజ్జనగుండ్లలో ఎప్పటి నుండో తిష్ట వేసిన సమస్యలకు అతి త్వరలోనే స్వస్తి పలుకుతామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 39వ డివిజన్ యస్. వి. యన్ కాలనీ 4వ లైన్(కొల్లి శారదా రోడ్డు) నుండి సాయి కృష్ణ నగర్ మీదుగా గుజ్జనగుండ్ల కరెంట్ ఆఫీస్ వరకు రూ.49లక్షల రూపాయల అంచనాలతో సైడు డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు నగరం గుజ్జనగుండ్లకు ఎన్నికల ప్రచారంలో తనకు సమస్యలే స్వాగతం పలకాయని, ఆరోజే తను గుజ్జనగుండ్లను సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతాని హామీనిచ్చానని, అందులో భాగంగా నేడు సైడు డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశానని తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో మురుగునీరు రోడ్డు మీద నిలిచి, తీవ్ర అసౌకర్యానికి గురయ్యి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి వెంటనే సైడు డ్రెయినుల నిర్మాణానికి శ్రీకారం చుట్టానని, మిగిలిన ప్రాంతాల్లో కూడా సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి కృషి చేస్తానని, గుజ్జనగుండ్ల పార్క్ అభివృద్ధికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లను పూర్తి చేస్తానని గళ్ళా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు సింగంశెట్టీ వీరయ్య, రుస్తుం బాబు, వనమా నరేంద్ర, షేక్ రఫీ, పాకాల పాటి శ్రీకాంత్, జాన సుబ్బారావు, తిమ్మిసెట్టి శ్రీనివాస్ రావు, కరణం రామ కృష్ణయ్య, టీడీపీ, జనసేన, బీజేపి నేతలు పాల్గొన్నారు.

# పట్టపు కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



● బీద రవిచంద్రయాదవ్ కు వినతి పత్రం అందజేత

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌తో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మత్స్య సహకార సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా మత్స్యకారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీద రవిచంద్రను ఘనంగా సత్కరించారు. 2.50 లక్షల జనాభా కలిగిన పట్టపు కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. గతంలో వాడ బలిజ, పల్లె, నెయ్యల, పట్టపు కులాలకు కలిపి మత్స్యకార కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేసిన మత్స్యకార నేతలు... పట్టపు కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని బీద రవిచంద్రయాదవ్ హామీ ఇచ్చారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో 80 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

● స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్

● శిక్షణ పొందిన "60"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 80 మహిళలకు శుక్రవారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 60వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 80 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల మాట్లాడుతూ నారా లోకేష్ స్త్రీశక్తి సభ్యులను తన కుటుంబ సభ్యులు లాగా చూస్తూ వారి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దశాబ్దాల తర్వాత మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు.

మహిళా సాధికారత కోసం చంద్రబాబు, నారా లోకేష్ ఎల్లప్పుడు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అకుల జయసత్య, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు డొట్ల దుర్గా మల్లేశ్వరి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి దామర్ల పద్మజ, మండల తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు యర్రంశెట్టి సునీత, మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, పట్టణ తెలుగు మహిళా కార్యదర్శి ఉదత లావణ్య, మండల తెలుగు మహిళా కార్యదర్శి గుమ్మడి కోటేశ్వరమ్మ, నియోజకవర్గ అంగన్వాడి సెల్ మహిళా కార్యదర్శి దివి లక్ష్మి, మండల తెలుగు మహిళా నాయకురాలు అంచే విజయలక్ష్మి, మహిళ నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయండి

● పంచాయతీరాజ్ వ్యవస్థను గడిలో పెట్టండి

● వైసీపీ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించింది



విజయవాడ (చైతన్యరథం): గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పంచాయతీలో చేసిన పనులకు, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను జగన్‌రెడ్డి ప్రభుత్వం కక్ష పూరితంగా నిలిపివేయడంతో 50 మంది అత్మహత్యలు చేసుకున్నారని రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి మొవ్వ లక్ష్మి సుభాషిని పోతుగంటి పేరయ్య అన్నారు. ఈ మేరకు జగన్ పాలనలో గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టాలని కోరుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నూతన కమిషనర్ కృష్ణ తేజను కలిసి వినతి పత్రం అందించారు. ఆనాడు అప్పులు చేసి పనులు పనులు చేసిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, చిన్నచిన్న కాంట్రాక్టులకు, గత వైసిపీ ప్రభుత్వం కక్షతో బిల్లులు చెల్లించకపోవడంతో. కోర్టును ఆశ్రయించగా కోర్టు తక్షణమే పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలని చీఫ్ జస్టిస్ ఉత్తర్వులు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. విచారణ పేరుతో ఉపాధిహామీ చట్టానికి వ్యతిరేకంగా ఒకే పనికి మూడు పర్యాయాలు ఎంక్వయిరీ వేసి చట్టానికి తూట్లు పొడిచారన్నారు. కేవలం తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో పనులు చేశారని కక్షతో చట్టానికి వ్యతిరేకంగా విచారణల పేరుతో వారిని నానా ఇబ్బందులు పెట్టారని తెలియజేశారు.

ఇప్పటికే దాదాపు రూ.530 కోట్లు పెండింగ్ లో ఉంచారని, కమీషనర్ కృష్ణ తేజకు తెలియజేశారు. ఉపాధి హామీ పనులు చేసిన వారు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని గుత్తేదారులకు త్వరగా నిధులు విడుదల చేసి వారికీ న్యాయం చేయవలసినదిగా కోరారు. గౌరవ ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పక న్యాయము చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చినట్లు వీరంకి వెంకట గురుమూర్తి మువ్వా లక్ష్మి సుభాషిని పోతుగంటి పేరయ్య తెలియజేశారు.



ఐదు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలోని గంగోలు, రాజంపాలెం గ్రామాల మధ్య ఉన్న పోలవరం కుడికాల్వకు అనుసంధానంగా ఉన్న తాడిపూడి కాల్వ వంతెన వద్ద ఉన్న కుడిప్రధాన కాల్వ 11వ కిలోమీటర్ సమీపంలో గట్టు ఇరువైపులా కుంగిందని శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సబ్‌కలెక్టర్ అశితోష్ శ్రీవాస్తవ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.



కదిరి టు రాయచోటి రోడ్డు మరమ్మత్తు పనులు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అన్న ఆదేశాల మేరకు వేగవంతంగా జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులు

## వ్యవస్థలతో జగన్ ఆటలాడుకున్నాడు

● మండిపడ్డ మాజీమంత్రి దేవినేని ఉమా



విజయవాడ (చైతన్యరథం): టీడీపీ మాజీ ఎమ్మెల్సీ ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం నేతలు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... చాంబర్ సర్పంచుల సంఘం కలిసి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా పనిచేశారన్నారు. స్థానిక సంస్థలు సర్పంచులు ఆత్మగౌరవం దెబ్బతినేలా ఏ విధంగా ఇబ్బందులు పద్దారో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి వాటిపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పంచాయతీరాజ్ వ్యవస్థను భ్రష్టుపట్టించి నిర్వీర్యం చేశాడన్నారు. రకరకాల వ్యవస్థలతో దశాబ్దాలుగా ఉన్న వ్యవస్థలతో జగన్మోహన్ రెడ్డి ఆటలాడుకున్నారని విమర్శించారు. విధ్వంసానికి గురైన వ్యవస్థ లన్నీ సరిదిద్ది గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర కృషి చేస్తున్నారని అన్నారు. నాడు జగన్మోహన్‌రెడ్డి ఎగిరెగిరిపడుతూ 23 సీట్లే అంటూ గెలిచేస్తే చివరకు 1+6+4= 11 సీట్లు వైసీపీకి వచ్చాయంటే ఇదే దేవుడు స్క్రిప్ట్ అని అన్నారు.

## పెద్దిరెడ్డి పాపాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తాయి

● చేసిన పాపాలకు శిక్ష తప్పదు : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): జగన్ ప్రభుత్వ హయాంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన భూ దందాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని, మదనపల్లిలో రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా బాధితుల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారని తెలుగుదేశం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన అమరావతి, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. అక్రమాలు బయటపడతాయని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం చేశారని విమర్శించారు. ఘటనలో గత ప్రభుత్వ పెద్దలు ఉన్నట్లు తేలిందని.. పెద్దిరెడ్డి ముఠా పేదల భూములు కొట్టేసిందని, సిగ్గులేకుండా జగన్ ఢీల్లీలో ధర్నా చేశారని సోమిరెడ్డి దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని, నెల్లూరు కోర్టులో ఓ మంత్రి ఫైల్స్ దొంగతనాలు చేశారని... ఇంకో మంత్రి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పత్రాలు తగలబెట్టారని సోమిరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఫైల్స్ దగ్ధం ఘటనతో మిథున్ రెడ్డి తమకు సంబంధం లేదని అంటున్నారని, మరి ఎవరికి సంబంధం ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. మొన్నటిదాకా వాళ్లే కదా అధికారంలో ఉందని.. బీజేపీలో చేరాలని ప్రయత్నం చేశారని.. అది కాస్త బెడిసికొట్టిందన్నారు. అధికారం కోసం... తప్పుడు పనుల నుంచి తప్పించుకోవడానికి వైసీపీ నేతలు బీజేపీ వైపు చూస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. చేసిన పాపాలకు శిక్ష తప్పదని, ప్రజలు ఇటువంటి దుర్మార్గుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాలను ఎగ్గొట్టేందుకు జగన్ ఢిల్లీ పారిపోయారని ఎద్దేవా చేశారు. శ్వేతపత్రాలపై మాట్లాడే దమ్ము, ధైర్యం వైసీపీ ఎమ్మెల్యేలకు లేదన్నారు. వైసీపీకి11 మంది ఎమ్మెల్యేలు ఉంటే ఏమైంది... నిజాయితీగా మాట్లాడడానికి ఒక్కరు చాలరా? అని సోమిరెడ్డి ప్రశ్నించారు.

# యూనివర్శిటీల్లో రాజకీయాలు ఉండకూడదు

● విద్యార్థులకు మెరుగైన విద్య, సౌకర్యాలు ఉండాలి
● ఎస్కేయూ రిజిస్ట్రార్ కి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
● ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన రిజిస్ట్రార్ రమేష్ బాబు



రాప్తాడు (చైతన్యరథం): యూనివర్శిటీల్లో రాజకీయాలకు చోటు లేదని.. ఏదైనా సరే నిబంధనల ప్రకారం జరగాల్సిందేనని ఎస్కేయూనివర్శిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్ గా నియమితులైన రమేష్ బాబు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.

నూతన రిజిస్ట్రార్ కి సునీత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనివర్శిటీలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించడంతో పాటు మెరుగైన సౌకర్యాలు కూడా ఉండేలా చూడాలని సూచించారు. యునివర్శిటీల్లో ఆ పార్టీ ఈ పార్టీ అనేవి ఉండకూదని.. అసలు రాజకీయాలకే అక్కడ చోటు లేదన్నారు. అందరూ కష్టపడి యూనివర్శిటీకి మంచి పేరు తీసుకురావాలన్నారు.

# జగన్ పాలన అప్పుల్లో ప్రథమం

● రాష్ట్ర విభజన కంటే వైసీపీ పాలనలోనే రాష్ట్రం ఎక్కువగా నష్టపోయింది
● 71 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో జరిగిన అప్పు కంటే... డబుల్ అప్పు జగన్ చేశాడు
● నాటి వైసీపీ ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంపై చర్యలు తీసుకోవాలని కోరిన మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర విభజన కంటే గత ఐదేళ్ల వైసీపీ పాలనలోనే ఏపీ ఎక్కువగా నష్టపోయిందని, జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ పాలనలో రాష్ట్రం తేరుకోలేనంతగా ఆర్థిక విధ్వంసానికి గురైందని, అప్పుల్లో ప్రథమం, ఆస్తుల కల్పనలో అధమం, ఆదాయ సృష్టిలో శూన్యం అనే విధంగా రాష్ట్రాన్ని తయారు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టడం, స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించడం, కార్పొరేషన్ల పేరుతో అప్పులు చేసి విచ్చలవిడిగా తన అనుయాయులకు దోచిపెట్టడమే లక్ష్యంగా పరిపాలన సాగించారని ధ్వజమెత్తారు. కాంట్రాక్టర్లు, వ్యాపారులు బిల్లుల కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి మునుపెన్నడు లేనివిధంగా 25వేల కేసులు వేశారంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏస్థాయికి దిగజారిపోయిందో అర్థమౌతుందన్నారు. వైసీపీ హయాంలో పెంచిన పన్నులు, పెరిగిన ధరల వల్ల పేద, మధ్య తరగతి బ్రతుకులు తలకిందుల య్యాయని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని ప్రభుత్వాలు కలిపి చేసిన అప్పుల కంటే జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పు రెట్టింపుగా ఉందన్నారు. రాష్ట్రంలో తలసరి అప్పు రూ.1.44 లక్షలుగా ఉందని, వృద్ధిరేటు 13.2 శాతం నుంచి 9.5 శాతానికి తగ్గిందని తెలిపారు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారని, ప్రభుత్వ ఆస్తులను కూడా తాకట్టు పెట్టారని మోహనకృష్ణ మండిపడ్డారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారని, 33 విభాగాల్లో ఉన్న సొమ్ము రూ.4700 కోట్లను మళ్లించారని అన్నారు. విశాఖలో రూ.1942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టారని, దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారని వెల్లడించారు. స్థానిక సంస్థల నుంచి రూ.3142 కోట్లు మళ్లించారని, డిస్కమ్‌ల నుంచి రూ.2166 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5243 కోట్లు మళ్లించి దోచుకున్నారని తెలిపారు. నాటి ప్రభుత్వ విచ్చలవిడి దోపిడిపై వెంటనే సీబీఐ విచారణ చేపట్టి కారుకులైన వారిని శిక్షించాలని కోరారు. వైసీపీ పాలనలో నాశనమైన వ్యవస్థలు, అన్ని రంగాల్లో జరిగిన భారీ అవినీతిపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు ప్రభుత్వ సంకల్పించిందని, ఇందులో భాగంగానే వేర్వేరు రంగాల్లో జరిగిన అవినీతి, వనరుల దుర్వినియోగంపై కూటమి ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేస్తోందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఎన్డీయే ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

# వైసీపీ ఎమ్మెల్యేలపై ఆదిరెడ్డి వాసు సెటైర్లు

● శ్వేతపత్రాల గురించి మాట్లాడమంటే.. శ్వేత ఎవరు అని అడిగే రకాలు అని ఎద్దేవా..
● ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని మండిపాటు
● అసెంబ్లీకి జగన్ రావాలన్నదే తమ నినాదం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): వైసీపీ ఎమ్మెల్యేలపై రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సెటైర్లు వేశారు. శ్వేతపత్రాల గురించి మాట్లాడమంటే.. శ్వేత ఎవరు అని అడిగే రకాలు అని ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ.. అసెంబ్లీకి రావాలి జగన్.. కావాలి జగన్ అన్నదే తమ నినాదమని తెలిపారు.

రాజకీయ హత్యలు అంటూ చేస్తున్న ఆరోపణలపై అసెంబ్లీకి వచ్చి కనీస వివరణ ఇవ్వకుండా జగన్ ఢిల్లీ వెళ్లి చిత్ర విచిత్ర విన్యాసాలు చేస్తున్నారని ఆదిరెడ్డి వాసు ఎద్దేవా చేశారు. చూస్తుంటే జగన్‌కు చిన్న మెదడు కూడా పోయిందని అనిపిస్తుందని విమర్శించారు. అసెంబ్లీకి జగన్ వస్తేనే బాగుంటుందని అన్నారు. కేసులు ఎంతమంది మీద ఉన్నాయని గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు అడిగితే ఎమ్మెల్యేల కళ్లన్నీ కూడా జగన్ రాక కోసమే ఎదురుచూస్తున్నాయని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి జగన్ రావాలన్నదే తమ నినాదమని చెప్పారు. .నేర, గంజాయి రాజధానిగా మారిన ఏపీ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ రామాంజనేయులు వైసీపీ బిస్కెట్లకు ఆశపడి తనను పార్టీ మారాలని ఒత్తిడి చేశారని బయటపెట్టారు.

# బడ్జెట్‌లో సేద్యానికి భరోసా



**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు పెద్దపీట వేశారు. మొత్తం రూ.1.52 లక్షల కోట్లను కేటాయించారు. సాగు ఉత్పాదకత పెంచడం, రైతు సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని సీతారామన్ ప్రకటించారు.**

## కేంద్ర ప్రభుత్వం తొమ్మిది ప్రాధాన్యతలు

ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వ 9 ప్రాధాన్యతలను ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.. అవే.. వ్యవసాయంలో ఉత్పాదకత పెంచడం; ఉద్యోగం, నైపుణ్యాలు పెంచడం; మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం; తయారీరంగం, సేవలు; పట్టణాల అభివృద్ధి; ఇంధన భద్రత; మౌలిక వసతుల అభివృద్ధి; ఆవిష్కరణలు, పరిశోధన-అభివృద్ధి; కొత్తతరం సంస్కరణలు.

రాష్ట్రాల భాగస్వామ్యంతో వ్యవసాయ రంగంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రోత్సహించడంతో పాటు వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహిస్తామని ఆర్థికమంత్రి ప్రకటించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 32 సాగు పంటలకు సంబంధించి అధిక దిగుబడినిచ్చేలా, కఠిన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా 109 కొత్త వంగడాలను విడుదల చేస్తామని బడ్జెట్‌లో ప్రస్తావించారు.

## విత్తన పరిశోధనలపై సమగ్రంగా సమీక్ష..



కేంద్ర ప్రభుత్వం తొమ్మిది ప్రాధాన్యతలను నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో పేర్కొన్నారు. వాటిలో ఒకటి వ్యవసాయంలో ఉత్పాదకత - స్థితిస్థాపకత. ఈ రంగం అభివృద్ధికి కఠిన వాతావరణ పరిస్థితులు తట్టుకునే విత్తనాల అభివృద్ధికి జరుగుతున్న పరిశోధనలను కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా సమీక్షించనుందని సీతారామన్ తెలిపారు.

## 4 కోట్ల మందికి జీవనోపాధి

తాజా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం రూ.1.52 లక్షల కోట్లు కేటాయించింది. వచ్చే ఐదేళ్లలో 4 కోట్ల మందికి ఉపాధి కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. బడ్జెట్‌లో గ్రామీణా భివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు కేటాయించారు.

## వ్యవసాయ రంగం వాటా పెరగాలి



మనదేశంలో వ్యవసాయరంగం మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయంలో సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోతుంది. వ్యవసాయంలో ఉపాధి అవకాశాలను సృష్టించడంతో పాటు వాణిజ్యీకరణ, వైవిధ్యం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే యువత వ్యవసాయం పట్ల ఆకర్షితులవుతారు. మనదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం వాటా కాలక్రమేణా క్షీణిస్తోంది. ప్రస్తుతం ఇది 15% కంటే తక్కువగా ఉండటం ఆందోళన కలిగించే అంశం. వ్యవసాయ రంగం వాటా పెరిగితేనే దేశ ఆర్థిక వ్యవస్థకు మంచిది.

## వ్యవసాయరంగంపై కీలక నిర్ణయాలు

1. దేశంలో సహజ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్రం ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులను సహజ వ్యవసాయం వైపు మళ్లేలా చూస్తామని పేర్కొంది. వారి ఉత్పత్తులకు ధ్రువీకరణ, బ్రాండింగ్ కల్పిస్తామని తెలిపింది.
2. కూరగాయల ఉత్పత్తి కోసం పెద్ద ఎత్తున క్లస్టర్లు ప్రధాన వినియోగ కేంద్రాలకు దగ్గరగా అభివృద్ధి చేయడం. కూరగాయల సేకరణ, నిల్వ, మార్కెటింగ్, సరఫరా కోసం రైతు ఉత్పత్తి సంస్థలు, సహకార సంఘాలు, స్టార్టప్‌లకు ప్రోత్సాహం.
3. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడి ఇచ్చే వంగడాల అభివృద్ధి కోసం వ్యవసాయ పరిశోధనలకు ప్రోత్సాహం.
4. అధిక దిగుబడినిచ్చే 109 నూతన వంగడాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే 32 ఆహార, పండ్ల పంటల రకాల విడుదల.
5. దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం చేస్తామని కేంద్రం వెల్లడించింది. ఆవాలు, వేరుశనగ, నువ్వులు, 'సోయాబీన్, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించేందుకు కృషి చేస్తామంది.
6. రొయ్యల సాగు, ప్రాసెసింగ్, ఎగుమతులకు నాబార్డు ద్వారా ఆర్థిక సాయం చేయనుంది.
7. దేశవ్యాప్తంగా 400 జిల్లాల్లో డిజిటల్ పంటల సర్వే చేపడతామని కేంద్రం తెలిపింది.
8. 5 రాష్ట్రాల్లో జన సమర్థ ఆధారిత కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టనుంది.

## గ్రామీణ ప్రాంతాల్లో భూములకు 'భూ-ఆధార్'!




గ్రామీణ ప్రాంతాల్లోని భూములకు భూ-ఆధార్ కేటాయింపు, పట్టణ ప్రాంతాల్లోని భూముల రికార్డులను డిజిటలీకరించే దిశగా కేంద్రం ఆలోచన చేస్తుంది. దీనికి సంబంధించి బడ్జెట్‌లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఓ ప్రకటన చేశారు. ఈ సంస్కరణల అమలు కోసం రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. వచ్చే మూడేళ్లలోపు ఈ డిజిటల్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రాలకు అవసరమైన ఆర్థికసాయం అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాల భూములకు భూ-ఆధార్ కేటాయింపు, భూసర్వే చిత్రాల డిజిటలజేషన్, భూముల రిజిస్ట్రీ, దానికి రైతుల అనుసంధానం వంటివి ఉంటాయి. పట్టణ ప్రాంతాల్లోని భూదస్త్రాలను జీఐఎస్ మ్యాపింగ్ ద్వారా డిజిటలీకరిస్తామని సీతారామన్ ప్రకటించారు.

